@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TS-27-0016491
మీ వార్త
తెలుగు డిజిటల్ దినపత్రిక
హైదరాబాద్
బుధవారం 2 అక్టోబర్ 2024
సంపుటి : 2
సంచిక : 268
పేజీలు : 8 వెల : 5/-
SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL




తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సి ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది



## పేదలకు కష్టం వస్తే అండగా ఉండేవాడే దేవుడు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- లక్షలాది మందికి నిద్రలేకుండా చేశారు
- ఎప్పుడు ఇండ్లు కూల్చుతరోనని ప్రజలు ఆవేదనలో ఉన్నారు.
- గరీబోళ్లంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నరు
- వాళ్ల బతుకులను ఆగం చేయాలని చూస్తున్నాడు

హైదరాబాద్

మూసీ ప్రక్షాళన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సర్వే, కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. హైదరాబాద్‌లో లక్షలాది మందికి నిద్రలేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఇండ్లు కూల్చుత రోనని ప్రజలు ఆవేదనలో ఉన్నారని - మిగతా3లో

# ఢిల్లీలో బిజీబిజీగా రేవంత్

- మంత్రివర్గ విస్తరణలో ఈసారి ఎవరికి అవకాశం దక్కుతుందో అని నేతల్లో ఉత్కంఠ
- దసరాలోపు మంత్రి వర్గాన్ని చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారని సమాచారం.
- అంతే కాకుండా హైడ్రా, మూసీ ప్రక్షాళన తదితర అంశాలపై అధిష్ఠానానికి వివరించే అవకాశం
- రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలతో చర్చించనున్నారు

న్యూఢిల్లీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి ఢిల్లీకి చేరుకున్నారు. ఇటీవల జమ్ముకశ్మీర్ ఎన్నికల ప్రచారంలో అస్వస్థతకు గురైన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పరామర్శించారు. ఆ తర్వాత ఢిల్లీలోని పార్టీ ముఖ్యనేతలతో సమావేశం అయ్యారురాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో చర్చించనున్నారు. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీపై మాట్లాడనున్నారు. పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీలో టీపీసీసీ(ఞఖఅఅ) కార్యవర్గం పైన చర్చించనున్నారు. మంత్రివర్గ విస్తరణలో ఈసారి ఎవరికి అవకాశం దక్కుతుందో అని నేతల్లో ఉత్కంఠ నెలకొంది. దసరాలోపు మంత్రి వర్గాన్ని చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారని సమాచారం. అంతే కాకుండా హైడ్రా, మూసీ ప్రక్షాళన తదితర అంశాలపై ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు - మిగతా3లో





## మత విశ్వాసాలకన్నా ప్రజల భద్రతే ముఖ్యం

- రోడ్లపై ఉన్న ఆలయాలు, దర్గాలు, గురుద్వారాలు తొలగించాల్సిందే: సుప్రీంకోర్టు
- ప్రజల భద్రతే ముఖ్యమని తేల్చిచెప్పిన అత్యున్నత న్యాయస్థానం
- బుల్డోజర్ జస్టిస్ పై దాఖలైన పిటిషన్ల విచారణలో కీలక వ్యాఖ్యలు
- భారతదేశంలో అన్ని మతాలకూ సమాన ప్రాధాన్యం ఉంటుందని వెల్లడి




## కులమతాల పేరుతో దేశ ఐక్యతకు కాంగ్రెస్ విఘాతం

- పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను కలుసుకునే అవకాశం ఇటీవల నాకు కలిగింది
- ఈ ఎన్నికలకు సంబంధించిన ఇదే నా చివరి ర్యాలీ... కాంగ్రెస్ పార్టీ రామమందిర నిర్మాణానికి అడ్డుపడింది
- జమ్మూకశ్మీర్‌లో సంపూర్ణంగా రాజ్యాంగాన్ని అమలు కానీయలేదు
- అసెంబ్లీల్లో, పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ పాటించలేదు
- హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ

-2లో



## అక్టోబర్ 6న జనతా కా అదాలత్

- మరోసారి జనతా కా అదాలత్‌ను నిర్వహించనున్న మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్
- ప్రజలు, ప్రభుత్వం మధ్య దూరాన్ని తగ్గించుకొనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.
- సెప్టెంబర్ 22వ తేదీన ఇదే కార్యక్రమాన్ని అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీలో నిర్వహించిన సంగతి తెలిసిందే.

## మూసీ అభివృద్ధిని అడ్డుకుంటే ప్రత్యక్ష ఉద్యమమే..

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మూసీని ప్యూరిఫైర్ రివర్‌గా మార్చాలని ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుంది

తెలంగాణ వచ్చాక మూసీ స్థితి మారుతుందని అనుకున్నాం

మూసీ కోసం కేటీఆర్ వెయ్యి కోట్ల అప్పు తెచ్చారు

పది సంవత్సరాలు పాలించి లక్షల కోట్లు దోచుకున్నారు



హైదరాబాద్

మూసీ అభివృద్ధిని అడ్డుకుంటే ప్రత్యక్ష ఉద్యమం చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మూసీని ప్యూరిఫైర్ రివర్‌గా మార్చాలని ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు. ప్రతిపక్షాలకు మానవత్వం లేదని మండిపడ్డారు. కేసీఆర్ కేటీఆర్, హరీష్‌లకు మానవత్వం లేదని విమర్శించారు. నల్గొండ జిల్లా - మిగతా3లో

3వ తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా

## చేప పిల్లల పంపిణీ కార్యక్రమం

- భవిష్యత్‌లో మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురవాలి
- వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో వెలుగులు నింపేందుకు ప్రణాళికలు
- మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా చెరువులు నిండుకుండలా మారాయని తెలంగాణ జిల్లాల్లోని అన్ని చెరువుల్లో చేపల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 3 వ తేదీ - మిగతా3లో

# సర్పంచ్‌గా పోటీ చేసే ఆశావాహులకు శుభవార్త

- ఇదివరకు సర్పంచ్‌గా పోటీ చేయాలి అంటే ఇద్దరు పిల్లలు మించి ఉండకూడదనే నిబంధన ఉండేది.
- ఎంతమంది పిల్లలున్నా కూడా సర్పంచ్ ఎన్నికల్లో పోటీకి అర్హులు అవుతారని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం
- ఈసారి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులకు పిల్లల సంఖ్య బెడద తప్పింది.
- ఇంకా దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టమైన వివరణ ఇవ్వాల్సి ఉంది.




హైదరాబాద్

గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ లాంటి స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థికి ముగ్గురు బిడ్డలు ఉంటే అనర్హులు అవుతారనే ప్రధానమైన నిబంధన ఉండేది. కానీ సర్పంచ్‌గా పోటీ చేసే ఆశావాహుల నుంచి వినతులు పెద్ద ఎత్తున రావడంతో ఈ నిబంధనలకు రేవంత్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో వెసులుబాటు కల్పించారు. ఈ మేరకు సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే ఆశావాహులకు రేవంత్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఇదివరకు సర్పంచ్‌గా పోటీ చేయాలి అంటే ఇద్దరు పిల్లలు మించి ఉండకూడదనే నిబంధన ఉండేది. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ నిబంధనను తొలగిస్తూ ముగ్గురు లేదా ఆపై ఎంతమంది పిల్లలున్నా కూడా - మిగతా3లో

## సమస్యను జఠిలం చేసేలా బీఆర్ఎస్ రాజకీయం చేస్తోంది

- హైడ్రా, మూసీ ప్రాజెక్టులపై మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన
- శుభ్రమైన నీరు. వాయువు అందించడమే మూసీ ప్రాజెక్ట్, హైడ్రా లక్ష్యాలు
- 2017లో బీఆర్ఎస్ హయాంలోనే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు అయ్యిందని
- 2020లో కేటీఆర్ మంత్రిగా ఉండగా బఫర్ జోన్ నిర్ధారించి ఇళ్లు కూల్చాలని నిర్ణయించారు



హైదరాబాద్

హైడ్రా కూల్చివేతలు, మూసీ సుందరీకరణ కోసం చేపడుతున్న మార్కింగ్ ప్రక్రియపై బాధితులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్న చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. శుభ్రమైన నీరు. వాయువు అందించడమే మూసీ ప్రాజెక్ట్, హైడ్రా లక్ష్యాలని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు వారు - మిగతా3లో

# మత విశ్వాసాలకన్నా ప్రజల భద్రతే ముఖ్యం



ప్రజల భద్రతే ముఖ్యం తప్ప మత విశ్వాసాలు కాదని దేశ అత్యున్నత న్యాయస్థానం మరోసారి స్పష్టం చేసింది. భారతదేశం లౌకిక దేశమని గుర్తుచేస్తూ రోడ్లను ఆక్రమించిన ఆలయాలు, దర్గాలు, గురద్వారాలు.. ఏ మతానికి చెందిన కట్టడాలైనా సరే తొలగించాల్సిందేనని తేల్చిచెప్పింది. ప్రజల భద్రత విషయంలో రాజీ ధోరణి ఎట్టి పరిస్థితుల్లోనూ కూడదని వివరించింది. ఈమేరకు బుల్డోజర్ జస్టిస్ కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు మంగళవారం ఈ వ్యాఖ్యలు చేసింది.

**ఇదీ కేసు...**

ఏదైనా నేరానికి పాల్పడిన వ్యక్తుల ఇళ్లను ప్రభుత్వం కూల్చివేస్తోందనే ఆరోపణలు ఇటీవల పెరిగాయి. అత్యాచారం, హత్య కేసులలో నిందితుల ఇంటిపైకి బుల్డోజర్లను పంపిస్తోందని పలు రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు వినిపిస్తున్నాయి. యూపీ, గుజరాత్, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. నేరం జరిగిన ఒకటి రెండు రోజుల్లో పలు కారణాలు చూపిస్తూ నిందితుల ఇళ్లను అధికారులు కూల్చివేస్తున్నారు. ఇది 'బుల్డోజర్ జస్టిస్' అంటూ సామాజిక మాధ్యమాలలో ప్రచారం జరుగుతోంది. దీనిని కోర్టులు ఆక్షేపించాయి. ఒకవేళ నిందితుడు నేరానికి పాల్పడినా సరే ఇంటిని కూల్చడం సరికాదని వ్యాఖ్యానించాయి. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. బుల్డోజర్ జస్టిస్ ను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను మంగళవారం సుప్రీం న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ విచారించారు. రాష్ట్ర ప్రభుత్వాల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. ఒకటీ రెండు సంఘటనల ఆధారంగా న్యాయస్థానం ఓ అంచనాకు రావద్దని కోరారు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి ముందుగా నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. అక్రమ కట్టడాలని తేల్చాక నోటీసులు ఇచ్చి కూల్చివేస్తున్నట్లు వివరించారు. ఏదో ఒక ఘటననో, ఓ వర్గం వారి ఆరోపణలతోనో కూల్చివేతలు అక్రమమని భావించవద్దని కోరారు. దీనిపై స్పందించిన సుప్రీం బెంచ్... మనది లౌకిక దేశమని గుర్తుచేస్తూ మత విశ్వాసాలకన్నా ప్రజల భద్రతే ముఖ్యమని గతంలోనూ పలు తీర్పుల్లో స్పష్టం చేసినట్లు తెలిపింది. రోడ్లపై ఉన్న మతపరమైన కట్టడాలను తొలగింపును కోర్టు సమర్థించిందని గుర్తుచేసింది. నిందితుల ఇళ్ల కూల్చివేత విషయంలోనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని, ఆక్రమణల తొలగింపు చట్టప్రకారమే జరగాలన్నదే ధర్మాసనం అభిప్రాయమని పేర్కొంది.

## దుష్యంత్ చౌతలా కాన్వాయ్‌పై రాళ్ల దాడి..
## సభలో ప్రసంగిస్తుండగా రాళ్లు విసిరిన దుండగులు



హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. జింద్ జిల్లా ఉచన కలాన్‌లో జననాయక్ జనతా పార్టీ అధ్యక్షుడు, హర్యానా మాజీ ఉప ముఖ్యమంత్రి దుష్యంత్ చౌతలా కాన్వాయ్‌పై రాళ్ల దాడి జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఈ దాడికి పాల్పడ్డారు. దుష్యంత్ చౌతలా బహిరంగ సభలో మాట్లాడుతుండగా.. కొందరు అగంతకులు గొడవ సృష్టించి కాన్వాయ్‌పై ఇటుకలు, రాళ్లతో దాడికి దిగారు. ఈ దాడిలో ఒక వాహనం అద్దాలు పగిలిపోయాయి. దాంతో పెద్ద సంఖ్యలో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. దుష్యంత్‌తోపాటు ఆజాద్ సమాజ్ పార్టీ నేత, ఎంపీ చంద్రశేఖర్ కూడా ఉచానాలో జరిగిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఉచానా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చౌతలా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. చౌతలా 2019లో కూడా ఇదే నియోజకవర్గం నుంచి గెలిచారు. 2014లో బీజేపీ అభ్యర్థి ప్రేమ్‌లత చేతిలో ఓడిపోయారు. ఈసారి చౌతలాపై బీజేపీ అభ్యర్థి చతర్భుజ్ అట్టారి (బీజేపీ), బ్రిజేంద్ర సింగ్ (కాంగ్రెస్) పోటీ చేస్తున్నారు. కాగా జింద్‌లో తన కాన్వాయ్‌పై దాడి గురించి పోలీసులకు ఫిర్యాదు చేశానని, దర్యాప్తు జరుపుతున్నారని చెప్పారు. దాడికి సంబంధించిన వీడియో ఫుటేజ్ అంతా తమ దగ్గర ఉందన్నారు. పార్టీ కార్యకర్తలు సంయమనం పాటించాలని చౌతలా కోరారు. ఎన్నికల కమిషన్‌కు తప్పనిసరిగా లేఖ రాస్తామని చెప్పారు. ఇలాంటి ఘటన జరగడం ఇది రెండోసారని, గత రెండు ఎన్నికల్లోనూ తనపై దాడులు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరక్కుండా ప్రత్యేక నిఘా బృందాన్ని పంపాలని కోరారు.

## డేరాబాబా మళ్లీ బయటకు...
## 4 ఏళ్లలో 15వ పెరోల్



**చండీగఢ్:** ఇద్దరు మహిళా భక్తులపై అత్యాచారానికి పాల్పడిన కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష పడిన డేరా సచ్చా సౌదా నేత గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ మరోసారి జైలు నుంచి బయటకు వస్తున్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల వేళ ఆయన పెరోల్‌పై బయటకు వస్తుండటం విశేషం కాగా, పెరోల్ కోరుతూ ఆయన చేసుకున్న విజ్ఞప్తిని భారత ఎన్నికల కమిషన్ సోమవారంనాడు ఆమోదించింది. గత తొమ్మిది నెలల్లో ఆయన పెరోల్‌పై జైలు బయటకు రానుండటం ఇది మూడవది కాగా, నాలుగేళ్ల క్రితం దోషిగా తేలిన తర్వాత పెరోల్ పొందడం పదిహేనవది. అక్టోబర్ 5న హర్యానా అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండగా, గతంలోని మున్సిపల్, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు పెరోల్‌పై డేరాబాబా విడుదలైన సందర్భాలున్నాయి. ఈసారి కూడా ఎన్నికలకు ఆయన విడుదలవుతున్నందున కొన్ని షరతులతో తాత్కాలిక విడుదలకు ఈసీ అంగీకరించింది. హర్యానాలో అడుగుపెట్టరాదని, ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనరాదని ఆంక్షలు విధించింది. గత ఆగస్టులోనూ 23 రోజులు పెరోల్‌తో డేరాబాబా జైలు బయటకు వచ్చారు. తిరిగి సెప్టెంబర్ 2న సునరియా జైలుకు తిరిగి వెళ్లారు.

## పేజర్లను పేల్చిన ఇజ్రాయిల్.. దీనిపై
## భారత ఆర్మీ చీఫ్ ఏమన్నారంటే




**న్యూఢిల్లీ:** భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఇవాళ ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ ఆయన కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఇటీవల లెబనాన్‌లో పేజర్లు పేలిన విషయం తెలిసిందే. అయితే ఆ పేజర్లను బాంబులుగా మార్చింది ఇజ్రాయిల్. మరి ఇలాంటి ఘటనలో ఇండియా జరగకుండా ఉండాలంటే ఏం చేయాలన్న ప్రశ్నకు జనరల్ ద్వివేది సమాధానం ఇచ్చారు. ఆ పేజర్లు తైవాన్ కంపెనీకి చెందినవని, కానీ వాటిని హంగేరీ కంపెనీకి సరఫరా చేశారని, హంగేరి కంపెనీ వాటిని లెబనాన్‌కు పంపిందన్నారు. ఇజ్రాయిలీలు ఓ షెల్ కంపెనీని క్రియేట్ చేసి.. హిజ్‌బొల్లాకు మాస్టర్‌స్ట్రోక్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. దీని కోసం ఎన్నో ఏండ్ల ప్రణాళిక అవసరం అని, అంటే ఆ దేశం ఆ ప్లాన్ ఎప్పుడో వేసిందన్నారు. మనం పోరాడుతున్న తీరుతో యుద్ధం ప్రారంభం కాదు అని, మనం ప్లానింగ్ స్టార్ట్ చేసిన రోజు నుంచే యుద్ధం మొదలైనట్లు అవుతుందని ఆర్మీ చీఫ్ ద్వివేది అభిప్రాయపడ్డారు. ఇదే చాలా ముఖ్యం అని ఆయన పేర్కొన్నారు. ఇక మన దేశం గురించి ఆలోచిస్తే, సప్లయ్ చెయిన్ విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. టెక్నికల్ స్థాయిలో అయినా లేక మాన్యువల్ స్థాయిలో అయినా కచ్చితంగా వేర్వేరు స్థాయిల్లో పర్యవేక్షణ ఉండాలన్నారు. అమర్‌నాథ్ యాత్రలో ఈసారి భక్తుల సంఖ్య ఇప్పటికే 5 లక్షలు దాటిందని, జమ్మూకశ్మీర్‌కు రెండు కోట్ల మంది టూరిస్టులు వచ్చినట్లు వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు కేవలం ఇద్దరు ఉగ్రవాదులను మాత్రమే రిక్రూట్ చేశారని, గతంలో ఈ సంఖ్య 300 వరకు ఉండేదన్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే, శాంతి, సామరస్యం దిశగా మనం వెళ్తున్నట్లు అనిపిస్తోందన్నారు. ఉగ్రవాదులు ఎక్కువ శాతం విదేశీయులే ఉన్నారని, సెక్యూర్టీ దళాలను పునరుత్తే చేశామన్నారు. పోలీసులు సమర్థవంతంగా పనిచేస్తేనే ఆ రాష్ట్రం నిలకడగా ఉంటుందన్నారు.

# అక్టోబర్ 6న జనతా కా అదాలత్



**న్యూఢిల్లీ :** ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ జనతా కా అదాలత్‌ను మరోసారి నిర్వహించనున్నారు. అక్టోబర్ 6వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలోని చత్రశాల్ స్టేడియంలో ఈ కార్యక్రమాన్ని ఆయన చేపట్టనున్నారు. సెప్టెంబర్ 22వ తేదీన ఇదే కార్యక్రమాన్ని అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీలో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ ప్రజలతో నేరుగా ప్రభుత్వం సంబంధాలు కలిగి ఉండేలా ఈ జనతా కా అదాలత్ కార్యక్రమాన్ని ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తెరపైకి తీసుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం వేదికగా ప్రజలు.. తమ సమస్యలను ప్రభుత్వంలోని మంత్రులతోపాటు ఉన్నతాధికారులతో నేరుగా విన్నవించుకోవచ్చు. ప్రజలు, ప్రభుత్వం మధ్య దూరాన్ని తగ్గించుకొనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. మద్యం కుంభకోణం కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం ఆయన్ని తీహాడ్ జైలుకు తరలించింది. ఈ కేసులో ఆయనకు ఇటీవల సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ముఖ్యమంత్రిగా ఎక్కడా సంతకం చేయవద్దంటూ సీఎం కేజ్రీవాల్‌కు షరతు సైతం కోర్టు విధించింది. దీంతో జైలు నుంచి విడుదలైన అరవింద్ కేజ్రీవాల్.. న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జనతా కా అదాలత్‌ను ఏర్పాటు చేశారు. రెండు రోజుల్లో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

అలాగే బీజేపీలో చోటు చేసుకున్న పరిణామాలతోపాటు ప్రధాని నరేంద్రమోదీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఆ మరునాడు ఆమ్ ఆద్మీ పార్టీ శాసన సభ పక్షం సమావేశమైంది. దీంతో అతిషిని ముఖ్యమంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. దీంతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సెనాతో సీఎం అరవింద్ కేజ్రీవాల్ సమావేశమ్యారు. అందులోభాగంగా తన ముఖ్యమంత్రి పదవికీ రాజీనామా లేఖతోపాటు అతిషిని సీఎంగా పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకున్న పత్రాలను ఢిల్లీ ఎల్జీకి అందజేశారు. దాంతో ఢిల్లీ సీఎంగా అతిషి బాధ్యతలు చేపట్టారు. ఇక అక్టోబర్ 6వ తేదీన చాత్రశాల్ స్టేడియంలో ఈ 'జనతా కా అదాలత్' కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ ఏడాది మార్చి 21వ తేదీన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. దీంతో నాటి నుంచి ఆయన జైల్లోనే ఉండిపోయారు. అలాగే ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా సైతం తీహాడ్ జైల్లోనే ఉన్నారు. దీంతో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య దూరం బాగా పెరిగిందని ఆ పార్టీలోని సీనియర్లు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది నవంబర్‌లోనే అంటే.. మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలతోనే నిర్వహించాలని అరవింద్ కేజ్రీవాల్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కానీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలోనే నిర్వహిస్తామని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది. అదీకాక.. రానున్న ఎన్నికల్లో ప్రజలు తన పార్టీని గెలిపిస్తే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టిస్తానంటూ అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. అందుకోసమే తాను ముఖ్యమంత్రి పదవికీ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## కేజ్రీవాల్, గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ విడుదల వెనుక బీజేపీ హస్తం

**కాంగ్రెస్ విజయావకాశాలను దెబ్బతీయాలనుకుంటున్నారని ఆరోపణ**

**హర్యానా ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా**

**తన సహచరులను బీజేపీ బెదిరిస్తోందన్న రాబర్ట్ వాద్రా**

ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, డేరా సచ్చా సౌదా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ జైలు నుంచి బయటకు రావడం వెనుక బీజేపీ హస్తం ఉందని ఏఐసీసీ నాయకురాలు ప్రియాంకగాంధీ భర్త రాబర్ట్ వాద్రా సంచలన ఆరోపణలు చేశారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయావకాశాలను దెబ్బతీసే లక్ష్యంతో వారిని విడుదల చేశారన్నారు. హత్య, అత్యాచారం, అభియోగాలు మోపిన గుర్మీత్ సింగ్‌ను ఎన్నికలకు 20 రోజుల ముందు విడుదల చేశారని, అలాగే కేజ్రీవాల్ కూడా బయటకు వస్తే హర్యానాలో ప్రచారం చేస్తారని, ఇది తమకు ఉపయోగపడుతుందని బీజేపీ భావిస్తున్నట్లుగా ఉందన్నారు. కానీ బీజేపీ ఊహించినట్లుగా వారు కాంగ్రెస్ పార్టీ గెలుపును దెబ్బతీయలేరన్నారు. హర్యానా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపిస్తారని వాద్రా ధీమా వ్యక్తం చేశారు. తనకు సంబంధించిన కంపెనీ ద్వారా హర్యానాలో ఉద్యోగాలు కల్పించగలనని రాబర్ట్ వాద్రా వెల్లడించారు. హర్యానాలో తాను ఉద్యోగాలు ఇవ్వగలనని, కానీ బీజేపీ తన సహచరులను బెదిరింపులకు గురి చేయడంతో వారు దూరంగా వెళ్లిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో పని చేయడం కష్టమని, ఆర్థికంగా తనను దెబ్బతీయాలని చూస్తున్నారని వాపోయారు.

# రాజకీయ కుట్రల బాధితురాలు నా భార్య




**బెంగళూరు:** రాజకీయలతో ఏమాత్రం సంబంధం లేని తన భార్య పార్వతి రాజకీయ విద్వేషాలు, కుట్రల భాదితురాలని, తీవ్ర మనోవేదనకు గురైందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. తన భూములను ముడా సంస్థకు ఇచ్చేస్తున్నట్టు ఆమె ప్రకటించడం, లేఖ రాయడం తనకు ఆశ్చర్యం కలిగించిందని, అయినప్పటికీ ఆమె నిర్ణయాన్ని తాను గౌరవిస్తున్నానని సామాజిక మాధ్యమం 'ఎక్స్' సీఎం తెలిపారు. పసుపు కుంకుమలుగా తన సోదరుడు ఇచ్చిన ప్లాట్లపై ఇంత రాద్ధాంత తగదని, ఎలాంటి అవినీతి మచ్చలేని తన భర్త రాజకీయ జీవితానికి ముప్పు తెస్తున్న 'ముడా'కు చెందిన 14 ప్లాట్లను తిరిగి ఇచ్చేస్తున్నట్టు సిద్ధరామయ్య భార్య సోమవారం ఒక లేఖ విడుదల చేశారు. దీనిపై సిద్ధరామయ్య స్పందిస్తూ, తన భార్యకు ఆమె సోదరుడు గిఫ్ట్‌గా ఇచ్చిన భూమిని 'ముడా' ఆక్రమించుకోవడంతో ప్రత్యామ్నాయ స్థలాన్ని ఆమె కోరిందని చెప్పారు. విజయనగరలో ప్రత్యామ్నాయం స్థలం ఇమ్మని ఆమె కోరలేదని, అయితే అక్కడే ఆమెకు స్థలం కేటాయించారని చెప్పారు. ఈ విషయాన్ని రాజకీయం చేశారని, బీజేపీ-జేడీఎస్ ఎలాంటి రాజకీయాలు చేసినా తాము ఎదుర్కొంటామని చెప్పారు. ఎలాంటి మచ్చలేని తన భర్త రాజకీయ జీవితాన్ని వివాదంలోకి లాగడం చూసే ఆమె భూములను తిరిగి ఇచ్చేయాలని నిర్ణయం తీసుకుందని, ఆ నిర్ణయం తనకు ఆశ్చర్యం కలిగించినా ఆమె నిర్ణయాన్ని తాను గౌరవిస్తున్నానని తెలిపారు. యడియూరప్ప కేసుకు, తన కేసుకు పొంతన లేదని కూడా సిద్ధరామయ్య తెలిపారు. డీనోటిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ కేసు ఆయనపై ఉందని, తనకు అలాంటిదేమీ లేదని అన్నారు. సెల్ఫ్ విట్నెస్‌గా తాను రాజీనామా చేయాల్సిన పని లేదనన్నారు. ఈడీ కావచ్చు, ఇంకెవరైనా కావచ్చు... లీగల్‌గా పోరాటం సాగిస్తానని చెప్పారు. తాను రాజీనామా చేసే ప్రసక్తే లేదని మరోసారి తేల్చిచెప్పారు.

## కులమతాల పేరుతో దేశ ఐక్యతకు కాంగ్రెస్ విఘాతం




**పల్వల్:** కులమతాల మధ్య చిచ్చు పెడుతూ దేశ ఐక్యతను విచ్ఛినం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ప్రధాన నరేంద్ర మోదీ అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్వల్‌లో మంగళవారం జరిగిన ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. కుల రాజకీయాలు, అవినీతి, రిజర్వేషన్లతో సహా పలు అంశాలపై కాంగ్రెస్‌ను తప్పుపట్టారు. "ఒక సామాన్య కార్యకర్తగా చాలాకాలంగా హర్యానా రాజకీయాలను ఆమూలాగ్రంగా నేను గమనించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను కలుసుకునే అవకాశం ఇటీవల నాకు కలిగింది. ఈ ఎన్నికలకు సంబంధించిన ఇదే నా చివరి ర్యాలీ. అయితే ఇది ఒక ప్రత్యేకమైన ర్యాలీగా ఎప్పటికీ గుర్తిండిపోయేలా మీరు చేశారు" అని మోదీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ రామమందిర నిర్మాణానికి అడ్డుపడిందని, జమ్మూకశ్మీర్‌లో సంపూర్ణంగా రాజ్యాంగాన్ని అమలు కానీయలేదని, అసెంబ్లీల్లో, పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ పాటించలేదని, దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించలేదని, కేవలం సొంత కుటుంబం కోసమే పనిచేసిందని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నో పాపాలు చేసినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే కలలు కంటోందని అన్నారు. కులతత్వాన్ని ప్రచారం చేస్తూ దేశభక్తిని అణగదొక్కాలని కాంగ్రెస్ చూస్తోందన్నారు. దేశభక్తుల ఐక్యతను దెబ్బతీయాలనుకుంటోందని ఆరోపించారు. హర్యానా ప్రజలు సమైక్యంగా నిలిచి అభివృద్ధికే ఓటు వేయాలని కోరారు. దేశాన్ని ప్రేమించే వారంతా ఐక్యంగా ఉంటామని హర్యానా ప్రజలు ప్రతిన పూనాలన్నారు.

## వర్ధమాన్ గ్రూపు ఎండీ ఓస్వాల్‌ను
## ఏడు కోట్లు మోసం చేసిన సైబర్ నేరగాళ్లు



**న్యూఢిల్లీ:** వర్ధమాన్ గ్రూప్ అధినేత ఎస్పీ ఓస్వాల్‌ను మోసం చేశారు. ఆయన వద్ద నుంచి ఏడు కోట్లు లాగేశారు. సీజేఐ డీవై చంద్రచూడ్ గెటప్‌లో.. ఓ వర్చువల్ ఫేక్ కోర్టురూమ్‌ను తయారు చేసి.. ఎస్పీ ఓస్వాల్‌ను బెదిరించారు. టెక్స్‌టైల్ సంస్థ ఎండీ అయిన ఓస్వాల్.. ఆగస్టు 28, 29వ తేదీల్లో డిజిటల్ చోరీకి గురయ్యారు. పలు అకౌంట్లకు ఏడు కోట్లు బదిలీ చేసేలా ఆయన్ను వత్తిడి చేశారు. అయితే ఆ అకౌంట్లను ఫ్రీజ్ చేసి, వాటి నుంచి సుమారు అయిదు కోట్లు రికవరీ చేశారు. సైబర్ నేరగాళ్లు ఎలా మోసం చేశారన్న విషయాన్ని ఆ వ్యాపారవేత్త వివరించారు. మనీ ల్యాండరింగ్ కేసులో విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందని బెదరిస్తూ.. ఆ సైబర్ గ్యాంగ్ ఆయన వద్ద నుంచి ఏడు కోట్లు వసూల్ చేశారు. మీ పేరుతో కెనరా బ్యాంక్ అకౌంట్ ఉందని, ఆ అకౌంట్ నుంచి ఆర్థిక అక్రమాలు జరిగాయని ఆ గ్యాంగ్ బెదిరించింది. ఆ అకౌంట్‌కు నరేశ్‌గోయల్ కేసుతో లింకు ఉన్నట్లు మోసగాళ్లు బెదిరించినట్లు తెలుస్తోంది. వీడియోకాల్ చేసి ఓ ఫేక్ కోర్టురూమ్‌ను సృష్టించారు. ఆ కోర్టు రూమ్‌లో సీజేఐ చంద్రచూడ్ తన కేసును విచారిస్తున్నట్లు ఫ్రాడ్‌స్టర్లు చూపించారని ఓస్వాల్ తెలిపారు. వాట్సాప్ ద్వారా సీజే ఇచ్చిన ఆదేశాలను పంపించారు. ఆ ఆదేశాల ప్రకారం ఓస్వాల్ వేర్వేరు అకౌంట్లలో ఏడు కోట్లు జమ చేశాడు. నరేశ్ గోయల్ కేసు నుంచి రక్షిస్తామని హామీ ఇస్తూ.. ఫేక్ సుప్రీంకోర్టు ఆదేశాలు తనకు పంపినట్లు ఓస్వాల్ తెలిపారు. ఓస్వాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆగస్టు 31వ తేదీన కేసు నమోదు చేశారు. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని సైబర్ క్రైం సెంటర్ ద్వారా మూడు అకౌంట్లను సీజ్ చేశారు. వాటి నుంచి 5.25 కోట్లు రికవరీ చేశారు. ఈ నేరం వెనుక అంతరాష్ట్ర గ్యాంగ్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అతాను చౌదరీ, ఆనంద్ కుమార్‌ను గౌహతిలో అరెస్టు చేశారు. ఆ ఇద్దరూ వ్యాపారులే. ఈ కేసులో మాస్టర్‌మైండ్, బ్యాంక్ ఉద్యోగి రూమి కాలిటా కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిమ్మి భట్టాచార్య, అలోక్ రంగి, గులామ్ ముర్తాజా, జాకిర్ కూడా ఈ కేసులో నిందితులుగా ఉన్నారు.

# పేదలకు కష్టం వస్తే అండగా ఉండేవాడే దేవుడు

-మొదటిపేజీ తరువాయి

చెప్పారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక పరిధి తులసీరామ్ నగర్‌లో మూసీ ప్రాంత వాసులను మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, సుధీర్ రెడ్డితో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఓట్లు వేసిన వారిపై సీఎం పగపట్టారన్నారు. గరీబోళ్లంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నరని, వాళ్ల బతుకులను ఆగం చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. మూసీమే లూఠో.. ఢిల్లీ మే బాంటో అనేది కాంగ్రెస్ నినాదమని విమర్శించారు. మీ ఇండ్ల మీదకు బుల్డోజర్ వస్తే కంటె అడ్డుపెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి కాదు.. ఆయన తాత వచ్చినా ఏమీ చేయలేరన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో సగం డబ్బులతో మూసీ ప్రక్షాళన చేపట్టారని ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంత వాసులను అడవిలోకి పంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు కడతామంటూ కూల్చుతున్నారని చెప్పారు. పేదల ఇళ్లు కూల్చుతుంటే ఈ ప్రాంత ఎంపీ ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఇద్దరూ కూడపలుక్కున్నారా? అని అడిగారు. పేదలకు కష్టం వస్తే అండగా ఉండేవాడే దేవుడని అన్నారు. రేవంత్ రెడ్డి నీవు మొగోడివైతే నీవు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బ్రోకర్లు విడగొట్టే ప్రయత్నం చేస్తారని, మన హక్కులను లాక్కునే హక్కు ఎవరికీ లేదన్నారు. మీకోసం బీఆర్ఎస్ తరఫున కోర్టులో కొట్లాడుతామని భరోసానిచ్చారు. కేటీఆర్

‘తెలంగాణల పెద్ద పండుగ అంటే దసరా. కానీ హైదరాబాద్‌లో లక్షలాది మంది పేదలకు నిద్రలేకుండా చేసింండ్రు. ఎప్పుడు ఇండ్లు కూలగొడుతరో, ఎప్పుడు తమ ఇంటి మీదికి బుల్డోజర్ పంపుతరో అన్నట్టు భయపడుతున్నరు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో పేదలకు కంటిమీద కునుకులేకుండా పోయింది. మన హక్కులు మనం తెలుసుకున్నప్పుడు.. ఏ ప్రభుత్వం కూడా ఇష్టం వచ్చినట్లు మనమీదికి రాదు. రేవంత్ రెడ్డి అడ్డుమారిగుడ్డిగా ముఖ్యమంత్రి అయి పది నెలలు అయింది. హైదరాబాద్‌లో రేవంత్ రెడ్డి ఎవరూ ఓట్లు వేయలే. అందుకే ఇక్కడి ప్రజలపై పగబట్టిండు. పదినెల్ల ముందట ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ ఇంట్లో ఒక్కరికే పింఛన్ ఇస్తున్నాడని, తాను ముఖ్యమంత్రికాంగనే ముసలవ్వ, ముసలయ్యకు ఇద్దరికీ పెన్షన్ ఇస్తానని చెప్పిండు. కేసీఆర్ రూ.2 ఇస్తున్నడు, నేను రూ.4 వేలు ఇస్తా అన్నడు. అత్తకేమే రూ.4 వేలు, కోడలుంటే రూ.2500 ఇస్తానన్నడు. ఆరు గ్యారంటీలు అన్నడు. మరి ఒక్కరికన్న వచ్చినయా రూ.2500,



రూ.4వేలు వచ్చినయా?. ఆడపడుచు పెండ్లికి రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తానడు.. కానీ తులం ఇనుమన్నా వచ్చిందా?. బంగారం రాదు. ఇనుము రాదు. మన్ను కూడా రాదు. ఇట్లా ఎన్ని కథలు చెప్పిండు.
రైతులకు రూ.15 వేలు ఇస్తానన్నడు. ఇచ్చిండా. ఆరు గ్యారంటీలు.. నూరు రోజులు అన్నడు. మూడొందల రోజులైంది. ఒక్కరికన్నా బుడ్డ పైసా అన్న వచ్చిందా. హామీలకు సంబంధి ఒక్క పైసా ఇవ్వలేదు. మూసీని రూ.లక్షా 50 వేల కోట్లతో సుందరీకరించి లండన్ లెక్క చేస్తాడట. ఇక్కడున్న పేదలను అడవిల పడేస్తాడట. మనమంతా చూస్తూ ఊరుకుందామా. ఇక్కడ 38 ఇండ్లకు ఆర్బీ ఎక్స్ అని రంగులు వేసిపోయింండ్రట. పక్కింటికి రంగేసి పోతే నాకేంటని ఊకోవద్దు. ఇండ్ల మీదికి జేసీబీ వచ్చిన, బుల్డోజర్ వచ్చినా కంచె అడ్డం పెట్టండి. 40, 50 ఏండ్ల నుంచి ఇక్కడే ఉంటున్నం. ఇండ్లు ఎలా కూలగొడుతరని ఆ బుల్డోజర్ డ్రైవర్‌ను అడగండి. ఇందిరమ్మ రాజ్యం అన్నరు. ఇందిరమ్మ చెప్పిందా.. సోనియమ్మ చెప్పిందా ఇండ్లు కూలగొట్టమని?. ఇందిరమ్మ ఇండ్లు కడతమన్నరు. ఇప్పుడు ఇండ్లు కూలగొతమంటున్నరు. ఇక్కడున్న ఇండ్లను కూలగొట్టి హెటల్ కడుతా, పార్కులు కడతా అంటే ఎవరికోసం?. గవర్నమెంట్లకు రాకముందు నల్లబిల్లులు కడుతా, కరెంటు బిల్లులు కడుతా అన్నడు. ఎప్పుడన్నా చెప్పిండా ఇండ్లు కూలగొడుతా అని. ఇండ్లు కూలగొడుతా అంటే ఓట్లు పడుతుండెనా?. మీరు గెలిపించిన ఎమ్మెల్యే ఇక్కడున్నడు. మరీ మీరు గెలిపించిన ఎంపీ ఎక్కడపోయిండు. కిషన్ రెడ్డి ఏడపోయిండు. గరీబోళ్లను లేపేయమని కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి కూడ బలుకున్నారా?. మీకు కష్టం వచ్చినప్పుడు ఎవరు మీతో ఉంటరో ఒక్కసారి అర్ధం చేసుకోండి. ఎవరి నియ్యత్ ఏందో ఆలోచించండి. దేవుని పేరుచెప్పి ఓట్లేయించుకునుడు కాదు.. పేద ప్రజలే దేవుండ్లనుకుంటే వాళ్లకు కష్టం వచ్చినప్పుడు వాళ్లకోసం నిలబడేటోడు నాయకుడు. అంతేతప్ప దేవుని పేరుచెప్పుకుని ఓట్లేయించుకుని పదవుల్లళ్ల కూర్చొని ప్రజలకు కష్టం వచ్చినప్పుడు తప్పించుకుని తిరిగోటోడు నాయకుడు ఎట్లయితడని కిషన్ రెడ్డిని అడుగుతున్న. ఇయ్యాల ఒక్క అంబర్‌పేట నియోజకవర్గంలోనే 16 వందల కుటుంబాలను రోడ్లపై పడేస్తున్నరు. కానీ బయటికి చెప్పే లెక్కలు వేరున్నయ్. లోపల అలగున్నయ్. సుమారు 40 వేల కుటుంబాలను అంటే లక్షన్నర మందిని రోడ్లమీద పడేసే ప్రయత్నం ఈ మూసీ ప్రాజెక్టు. ఎవడడిగిండు అసలు ఈ మూసీ ప్రెజెక్టును. గరీబోళ్లకు రూ.2500 ఇస్తాన్నవ్ అది ఇవ్వు. బతుకమ్మ చీరలు రెండిస్తా అన్నవ్. ఒక్కటీకూడా లేదు. రేవంత్ రెడ్డిని నమ్ముకుంటే ఒక్కటి కూడా ఉండవ్. గరీబోళ్లకు పనిచేయమని గద్దెనెక్కిస్తే.. ఇవాళ పేదోళ్ల ఇండ్లు కూలగొడుతా.. రోడ్డుమీద పడేస్తా అంటే ఇక్కడ చూస్తూ ఊకునేటోళ్లు ఎవ్వరు లేరు. భుజం భుజం కలిపి మీతో కలిసి కొట్లాడుతం. 2400 కిలోమీటర్ల నమామీ గంగ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ ప్రభుత్వం రూ.20 వేల కోట్లు ఖర్చుపెడితే.. 55 కిలోమీటర్ల మూసీ ప్రాజెక్టుకు రేవంత్ రెడ్డి రూ.లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెడ్తడట. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రూ.4 వేల కోట్లతోని మూసీ శుద్ధి చేసేందుకు ఎస్టీపీ ప్రాజెక్టులు ప్రారంభించాం. అదేవిధంగా మూసీపై 540 కోట్లతో 15 బ్రిడ్జిలు మంజూరు చేసినం.
బీఆర్ఎస్ హయాంలో ఇదే ప్రాజెక్టుకు రూ.16 వేల కోట్లు అవుతాయని లెక్కగట్టాం. కానీ ఒకేసారి పది రెట్లు ఎలా పెరిగింది? దీనికి సమాధానం చెప్పేటోడు లేడు. ఇండ్లు కూలగొడతామంటే తాము ఊరుకునేది లేదు. శంకర్‌నగర్‌లో ఇండ్లు కూలగొడుతున్నరట. రేవంత్ రెడ్డికి ఏమన్నా సిగ్గుంటే.. నిన్ననే హైకోర్టు చెప్పింది. ఇండ్లు కూలగొట్టదని. రేవంత్ రెడ్డి నువ్వు మొగోనివైతే ముందు ఆరు గ్యారంటీలు అమలు చేయ్. ఆడపిల్లలకు ఇస్తానన్న నెలకు రూ.2500 ఇవ్వు. ముసలోళ్లకు రూ.4 వేలు ఇవ్వు. రైతులకు రుణమాఫీ చెయ్. రైతుబంధు రూ.15 వేల ఇవ్వు. ఆటో డ్రైవర్లకు బోర్డు పెడతా అన్నవ్ ముందు అది చెయ్. పేదవాళ్లను ఆదుకో. దమ్మొంటే గరీబోళ్లకు 2 లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టు. కానీ ఉన్న ఇంట్ల నుంచి తీసుకెళ్లి బయట పడేస్తామంటే ఊరుకునే లేదు. కాంగ్రెస్‌ళ్లు నలుగురు బ్రోకర్‌గాళ్లు వస్తరు.. మిమ్మల్ని విడగొట్టే ప్రయత్నం చేస్తరు. ఏ బ్రోకర్‌ను నమ్మొద్దు. మీ ఇళు ్లను కాపాడుకోవాలంటే ఐక్యమత్యంతో ఉండాలి. మిమ్మల్ని ఎవరు ముడుతడో తామంతా చూస్తామని.. ఒక్క కాల్ కొడితే తామంతా ఒస్తాం. మీరు ఎంత గట్టిగ నిలబడితే.. మీ ఇండ్లు అంతే గట్టిగ నిలబడుతయ్. మున్సిపల్ ఎన్నికలప్పుడు ఓటుతో జాడిచ్చి కొట్టాలి. మీ హక్కులు మీ దగ్గర గుంజుకునే హక్కు ఎవరికీ లేదు. కేసీఆర్ మీకు అండగా ఉన్నడు. మీ ఇండ్లు పోకుండా చూసుకునే బాధ్యతా మాది. ఆర్‌బీఎక్స్ అని ఉంటే దానిని తుడిపేసి కేసీఆర్ అని రాయండి. రేవంత్ రెడ్డి లాంటోడు మంచి మాటకు వినడు.’ అని కేటీఆర్ అన్నారు.

## మూసీ అభివృద్ధిని అడ్డుకుంటే ప్రత్యక్ష ఉద్యమమే..

-మొదటిపేజీ తరువాయి

గ్రౌండ్ వాటర్‌లో ఫ్లోరైడ్ ఎక్కువని తెలిపారు. పది సంవత్సరాలు పాలించి లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. మూసీలో పారేది విషపు నీళ్లని.. తెలంగాణ వచ్చాక మూసీ స్థితి మారుతుందని అనుకున్నామన్నారు. మూసీ కోసం కేటీఆర్ వెయ్యి కోట్ల అప్పు తెచ్చారన్నారు. అయితే మూడు నాలుగు కోట్లు పెట్టి వాళ్లు విల్లా కొనుక్కుంటే.. గుడిసె వేసుకుని నివాసం ఉంటున్న వాళ్లు మూసీ పక్కన ఉండడం వల్ల ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

**మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు...**

కేసీఆర్‌కు అసెంబ్లీకి వచ్చే మొఖమే లేదన్నారు. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ వచ్చి మూసీ ప్రక్షాళనపై మాట్లాడాలన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లేవకుండా చేస్తానన్నారు. కేసీఆర్, కేటీఆర్ నాయకులు కాదని.. రాజకీయ నాయకులే అంటూ వ్యాఖ్యలు చేశారు. “కేసీఆర్, కేటీఆర్ మా ఊరిలో బస చేద్దాం. మా ఊరిలో టిఫిన్ కూడా చేయలేవు” అంటూ.. మాయమై పోతున్నడమ్మ మనిషిన్నవాడు అనే పాటను మంత్రి గుర్తు చేశారు. “మీరు మనుషులేనా? కనీసం మానవత్వం లేదా? మూసీ డెవలప్‌మెంట్ బోర్డు అన్నావ్ కదా ఏమైంది? లక్షల కోట్లు సంపాదించావ్.. పేదలపై కొంచెం కూడా జాలి లేదా? కాళేశ్వరం ఒక తుగ్లక్ పని.. మల్లన్న సాగర్ నిర్వాసితులను గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిందో చూశాం.. మూసీ పరిస్థితి ఎలా ఉందో కేసీఆర్ దగ్గర ఓఎస్‌డీగా పనిచేసిన ప్రియాంక వర్గీస్‌ను అడగండి. మల్లన్న సాగర్ నిర్వాసితులను పోలీసులతో ఎందుకు కొట్టించారు. మూసీ ప్రక్షాళన చేస్తే కమిషన్ రాదని మొదలు పెట్టలేదా? పదేండ్లు అధికారంలో ఉండి పార్లమెంట్ ఎన్నికల్లో అలా ఓడిపోవడానికి సిగ్గు లేదా?” అంటూ విమర్శలు గుప్పించారు.

# ఢిల్లీలో బిజీబిజీగా రేవంత్

-మొదటిపేజీ తరువాయి

ఎదురవుతున్న నేపథ్యంలో, ఈ నిర్ణయం తీసుకోవడం వెనక ఉన్న కారణాలను ఆయన అధిష్ఠానానికి వివరించే అవకాశం ఉంది. ఇది ఇలా ఉంటే కథువా బహిరంగ సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతుండగా ఉన్నట్టుండి అదుపు తప్పి కింద పడబోయారు. పక్కనే ఉన్న నేతలు ఖర్గేను కిందపడకుండా గట్టిగా పట్టుకున్నారు. కాసిన్ని నీళ్లు తాగిన ఖర్గే.. మళ్లీ ప్రసంగం కొనసాగించారు. ఆయన అస్వస్థతకు గురికాక ముందే తనకు 83ఏళ్లు అయినప్పటికీ.. ఫిట్ గా ఉన్నాని అన్నారు. మోదీ సర్కార్ ను గద్దె దించే వరకు తాను బతికే ఉంటానన్నారు. జమ్ము కాశ్మీర్ కు మళ్లీ రాష్ట్ర హోదా వచ్చే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సుమారు పది నెలలు అవుతుంది. ఇంకా పూర్తి స్థాయి మంత్రివర్గ విస్తరణ కాలేదు. గత నాలుగు నెలలుగా మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని పెద్ద ఎత్తున ప్రచారం జరగుతుంది తప్పా..అది వాస్తవ రూపం దాల్చడం లేదు. పార్లమెంట్ ఎన్నికలతర్వాత కేబినెట్ విస్తరణ ఉంటుందని చాలా మంది అనుకున్నారు. కానీ పార్లమెంట్ ఎన్నికలు ముగిసి ఐదు నెలలు అవుతున్నా ..మంత్రి వర్గ విస్తరణ జరుగలేదు. నెలల కొద్ది సమయం గడుస్తున్నా మంత్రివర్గ విస్తరణలో మాత్రం స్పష్టత రావడం లేదు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లిన ప్రతి సారి ఇక తమకు మంత్రి పదవి ఖాయం అన్నట్లుగా నేతలు తెగ ఫీలవుతున్నారు. మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందా అన్న సమాచారాన్ని అనుయాయుల ద్వారా తెలుసుకుంటున్నారట. ఇలా రేవంత్ ఢిల్లీ వెళ్లిన ప్రతి సారి మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్న నేతల పరిస్థితి ఇలానే ఉంటుందని సమాచారం. సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లడం , మంత్రి పదవి వస్తుందని నేతలు జిల్లాలో హడావుడి



చేయడం పరిపాటిగా మారింది తప్పా మంత్రి వర్గ విస్తరణ మాత్రం జరగడం లేదు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ పేరును కాంగ్రెస్ అధిష్టానం అధికారికంగా ప్రకటించారు. దీంతో నేతల్లో మరోసారి ఆశలు చిగురెత్తాయి. పీసీసీ అధ్యక్షుడిని ప్రకటించారంటే త్వరలో కేబినెట్ విస్తరణ కూడా ఉంటుందని నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక తమకు మంత్రి పదవి ఖాయం అని కలలు కంటున్నారు. ఈ సారి దసరాలోపు కేబినెట్ విస్తరణ ఉంటుందని తాజాగా కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. దీంతో నేతలు మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్దపడుతున్నారు. దీంతో తమకు అనుకూలంగా ఉన్న వర్గాల ద్వారా ఢిల్లీ పెద్దలతో రాయబారం నడుపుతున్నారట. కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే అధిష్టానం పెద్దలతో పలు మార్లు సంప్రదింపులు జరిపారు. ఐనా మంత్రివర్గ విస్తరణ జరగకపోవడంపై కాంగ్రెస్ లో తీవ్ర చర్చ జరుగుతుంది.

# సర్పంచ్‌గా పోటీ చేసే ఆశావాహులకు శుభవార్త

-మొదటిపేజీ తరువాయి

సర్పంచ్ ఎన్నికల్లో పోటీకి అర్హులు అవుతారని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. ముగ్గురు పిల్లలు ఉండి సర్పంచ్‌గా పోటీ చేయాలి అనే వారికి రేవంత్ ప్రభుత్వం ఊరట కల్పించిందని అన్నారు. ఈసారి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులకు పిల్లల సంఖ్య బెడద తప్పింది. గతంలో ఇద్దరు పిల్లలు ఉన్న వారికి మాత్రమే పోటీ చేసే అవకాశం ఉండేది. ముగ్గురు అంతకన్నా ఎక్కువమంది పిల్లలు ఉంటే పోటీకి అనర్హులు. కానీ, 2019 మున్సిపల్ చట్ట ప్రకారం పిల్లలు ఎంతమంది ఉన్నా ఈ సారి పంచాయతీ ఎన్నికల్లో పోటీకి ఆటంకాలు లేవని రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే అభ్యర్థులకు ఏఏ సందర్భాల్లో ఇందులో మినహాయింపులతో కూడిన వెసులుబాట్లు లభిస్తాయి అన్న విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టమైన వివరణ ఇవ్వాల్సి ఉంది. కాగా, గతంలో పంచాయతీ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థికి ముగ్గురు పిల్లల విషయంలో అనర్హతకు సంబంధించిన చట్టం 1994 మే 30 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ తేదీకి ముందు ఎంత మంది పిల్లలున్నా అర్హులవుతారు. చట్టం అమల్లోకి వచ్చిన ఒక సంవత్సరంలోగా అంటే 1995




మే 29 లోగా మూడో బిడ్డ పుట్టినా అనర్హులు కాకుండా కూడా మినహాయింపు ఉంది. 1995 మే 30 ఆ తర్వాత జన్మించే పిల్లలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. దత్తత తీసుకున్న పిల్లలతో సహా ఇద్దరికి మించినట్లయినా అర్హులే అవుతారు. దత్తతకు సంబంధించిన పిల్లలు అసలు తల్లిదండ్రుల లెక్కలోనే ఉంటారు. ఈ మేరకు 2006లో హైకోర్టు కూడా ఈ తీర్పు ఇచ్చింది. అదే విధంగా అభ్యర్థికి ముగ్గురు పిల్లలు ఉండి ఒకరిని దత్తత ఇచ్చేసినా అనర్హులే అవుతారు. అభ్యర్థి మొదటి భార్య ద్వారా ఇద్దరు పిల్లలను కలిగి రెండో భార్య ద్వారా మరో బిడ్డను జన్మనిస్తే అనర్హుడి కిందే లెక్క. అయితే మొదటి భార్య ఒక బిడ్డను మాత్రమే జన్మనిస్తే రెండో భార్యకు మాత్రం అనర్హత వర్తించదు. నామినేషన్ వేసే నాటికి ముగ్గురు పిల్లలు ఉండి, పరిశీలన జరిగే రోజుకు అందులో ఒకరు చనిపోయినా కూడా అర్హుడవుతారు. ఇదివరకే ఇద్దరు పిల్లలు కలిగి ఉండి మూడోసారి గర్భం ధరించినా.. అధికారులు పిల్లల లెక్క పరిశీలన కోసం వచ్చే తేదీ నాటికి ఇద్దరే పిల్లలున్నందున అర్హులు అవుతారు. 1995 మే 29 నాటికి ఒక బిడ్డ మాత్రమే ఉండి ఆ తర్వాత ఇద్దరు కవలలు పుట్టినా అర్హుడేఅవుతారు. ఆ తేదీతో నిమిత్తం లేకుండా మొదటి కాన్పులో ఒక బిడ్డ కలిగి తర్వాత కవలలు జన్మించినా అర్హులే అవుతారు. అయితే మొదటి కాన్పులో కవలలు కలిగిన తర్వాత మరో బిడ్డ జన్మనిస్తే అనర్హుడవుతారు. అదే విధంగా ఒకే కాన్పులో ముగ్గురు పుట్టినా పోటీ చేయడానికి అనర్హత వర్తించదు.

## 3వ తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం

-మొదటిపేజీ తరువాయి

నుండి చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో తెలంగాణ మత్యశాఖ తరుపున చేపల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. జిల్లాలో మంత్రులు ,విప్ లు , ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ,ఎంపిలు కార్పోరేషన్ చైర్మన్ లు , ప్రభుత్వ సలహాదారులు మత్స్య కార్మిక కుటుంబాలకు అండగా ఉండే విధంగా చేపల పంపిణీ కార్యక్రమం లో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో వ్యవసాయం దాని అనుబంధ రంగాల్లో వెలుగులు నింపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. చెరువుల్లో వేసే దానిలో నాణ్యమైన చేప పిల్లల పంపిణీ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. చేప పిల్లల పంపిణీ గ్రామాల్లో ఒక పండగ వాతావరణంలో జరగాలని సూచించారు. అన్ని చెరువులు , ప్రాజెక్ట్ లు జలకళ సంతరించుకోవడంతో చేప పిల్లల పంపిణీ భవిష్యత్ లో మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, ఫిషరీస్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్ తో పాటు , డైరెక్టర్ ప్రియాంక అలా చేప పిల్లల పంపిణీ కార్యక్రమంకి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## కేటీఆర్ కారుపై కాంగ్రెస్ గూండాల దాడి.. రాహుల్‌గాంధీని నిలదీసిన హరీశ్‌రావు



మూసీ బాధితులను పరామర్శించేందుకు వెళ్తుండగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కారుపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లిన హరీశ్‌రావు.. మీరు చెప్పిన విధ్వంసకర బజార్‌లో ప్రేమ దుకాణం అంటే ఇదేనా అని విమర్శించారు.
మూసీ బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న కేటీఆర్‌పై కాంగ్రెస్ రౌడీ మూకల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు. ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తున్న ప్రతిపక్షాల మీద దాడులు చేయడమేనా ప్రజా పాలన అంటే అని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధుల ఇళ్ల మీద దాడులు, నాయకుల అరెస్టులు, అక్రమ కేసులు.. ఇదేనా మీరు చెప్పిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని నిలదీశారు. కేటీఆర్‌పై దాడికి తెగబడిన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ డీజీపీని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్)లో తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో కాంగ్రెస్ విఫలమైందని పేర్కొన్నారు.

**అసలేమైంది?**

మూసీ– హైడ్రా బాధితులకు అండగా నిలబడ్డారని ఇప్పటికే హైదరాబాద్ తెలంగాణ భవన్ వద్ద ఆందోళనకు దిగిన కాంగ్రెస్ కార్యకర్తలు.. తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కారుపైనా దాడికి తెగబడ్డారు. గోల్నాక మూసీ బాధితులను పరామర్శించేందుకు వెళ్తుండగా ముషీరాబాద్‌లో కేటీఆర్ కారును అడ్డుకున్నారు. ఆపై దాడికి యత్నించారు. అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది, బీఆర్ఎస్ కార్యకర్తలు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ కాంగ్రెస్ గూండాలు ఏ మాత్రం తగ్గలేదు. కొందరైతే ఏకంగా కారుపైకి ఎక్కి మరీ దురుసుగా ప్రవర్తించారు. చివరకు బీఆర్ఎస్ శ్రేణులు వారిని తన్ని తరిమివేశారు. అనంతరం అంబర్‌పేట గోల్నాక పరిధిలోని తులసీరామ్ నగర్ వెళ్లిన కేటీఆర్ అక్కడ మూసీ బాధితులను పరామర్శించారు.

## సమస్యను జఠిలం చేసేలా బీఆర్ఎస్ రాజకీయం చేస్తోంది

-మొదటిపేజీ తరువాయి

తీసుకున్న నిర్ణయాలను మరిచిపోయి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2017లో బీఆర్ఎస్ హయాంలోనే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు అయ్యిందని ఆయన ప్రస్తావించారు. కాలుష్య నివారణకు, రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేయాలని 2017 కార్పొరేషన్ ఏర్పాటు చేశారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.
“బీఆర్ఎస్ హయంలోనే ఆక్రమణలు, అక్రమ కట్టడాలు ఎన్ని ఉన్నాయో తేల్చాలని చెప్పారు. బఫర్ జోన్ బౌండరీలు నిర్ధారణ చేయాలని ఆదేశించారు. అక్కడ ఉన్నవారిని పంపించాలని తీర్మానించారు. 2020లో కేటీఆర్ మంత్రిగా ఉండగా బఫర్ జోన్ నిర్ధారించి ఇళ్లు కూల్చాలని నిర్ణయించారు. 2021లో మరో మీటింగ్ పెట్టి అక్రమ కట్టడాలు కూల్చాలని ఆదేశించారు. 2022లో మరో మీటింగ్ పెట్టి నిర్వాసితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని చెప్పారు” అని పేర్కొన్నారు.
“మూసీకి రెండు వైపులా 55 మీటర్లు రోడ్లు వేయాలని, 50 మీటర్లు బఫర్ జోన్‌గా గుర్తించాలని 2016లోనే జీవో 7 తీసుకొచ్చారు. యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు కూల్చాలని చెప్పారు. లక్షా 50 వేల క్యూసెక్కుల కంటే ఒక్క క్యూసెక్కు ఎక్కువ వచ్చినా ప్రాణ నష్టం జరుగుతుందని 2019లో ఓ సర్వే తేల్చింది. ఆనాడు మీరు ఆలోచన చేస్తే మంచిది. ఈ రోజు మేము మంచి నీరు, గాలి ఇవ్వాలనుకోవడం తప్పా?. మంచి ఆలోచనతో పని చేపడుతున్నాం. సమస్యను జఠిలం చేసేలా బీఆర్ఎస్ రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం, మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల విషయంలో ఆనాడు మీరు ఎందుకు కనికరం చూపలేదు. అధికారం పోయి ఏం చేయాలో తోచక బురద చల్లుతున్నారు. కింది స్థాయి అధికారులు పొరపాట్లు చేస్తే ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుంది. ఎవరినీ ఇబ్బంది పెట్టే ఉద్దేశ్యం మాకు లేదు” అని మంత్రి శ్రీధర్ బాబు క్లారిటీ ఇచ్చారు.

## రూ.2.80 కోట్ల విలువ చేసే గంజాయి దగ్ధం




**ఖమ్మం :** గంజాయి కట్టడికి అధికారులు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎక్కడి కక్కడ తనిఖీలు చేస్తూ గంజాయిని సీజ్ చేస్తున్నారు. తాజాగా ఖమ్మం జిల్లాలో భారీగా గంజాయిని ఎక్సైజ్ అధికారులు దగ్ధం చేశారు. వివరాల్లోవెళ్తే .. జిల్లాలోని ఆరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో 72 కేసుల్లో పట్టుకున్న 1120 కేజీల గంజాయిని ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి పర్యవేక్షణలో మంగళవారం దగ్ధం చేశారు. ఎవరైనా గంజాయి అమ్మినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. యువత గంజాయి వంటి అన్ని రకాల మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## టీచర్ ఎమ్మెల్సీ ఓటు ప్రక్రియ ప్రారంభం.. తాసిల్దార్ శ్వేతా రావు..

రేగొండ : మీ వార్త న్యూస్



వరంగల్, ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ టీచర్స్ పదవి కాలం మార్చి 29న ముగుస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా (భూపాలపల్లి) 108 నియోజకవర్గంలోనీ మండలాలకు చెందిన అర్హులైన ఉపాధ్యాయులు ఓటు నమోదు ప్రక్రియ ప్రారంభం అయ్యాయని తాసిల్దార్ శ్వేతారావు పేర్కొన్నారు. వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ పదవి కాలం మార్చి 29న ముగిస్తున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశం మేరకు సెప్టెంబర్ (30) సోమవారం నుంచి అర్హులైన టీచర్లు నవంబర్ 6 వరకు తమ ఓటు నమోదు చేసుకోవాలని ఎమ్మార్వో శ్వేత రావు సూచించారు.టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల్లో తమ ఓటును కలిగి ఉండేందుకు అర్హులైన టీచర్స్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఎలక్షన్ -కమిషన్ ఆదేశంతో భూపాలపల్లి జిల్లాలోని 108 పరిధి మండలాలోని ఉపాధ్యాయులు నవంబర్ 6 వరకు తమ ఓటు నమోదు కోసం అవకాశాలు ఉన్న నేపథ్యంలో అర్హులైన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలను ఎమ్మార్వో శ్వేత రావు ఒక ప్రకటనలో కోరారు.

## ఇందిరమ్మ రాజ్యం లో కరెంట్ కష్టాలు

కరెంటు సమస్యలు తీర్చాలని తహసీల్దారు కు వినతిపత్రం



పెబ్బేర్ ( మీ వార్త ):

పెబ్బేర్ మండలం శాఖాపూర్ వై, గ్రామంలో కరెంటు కోతలు ఎక్కువై కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది నిరంతరం కరెంటు కోతలతో గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, శాఖాపూర్ గ్రామానికి కరెంటు కష్టాలు తొలగిపోవాలంటే తోమాలపల్లె సబ్ స్టేషన్ త్వరగా ప్రారంభించి శాఖాపూర్ వై, గ్రామంతో పాటు తోమాలపల్లె, రాంపురం, రామమ్మపేట, గ్రామాల కరెంటు సమస్యలను తీర్చాలని తహసీల్దార్ కు విద్యుత్ ఏఈ ఆఫీసులో వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో శాఖాపూర్ గ్రామ ప్రజలు వి వెంకటన్న గౌడ్, సంద కేశవ్,పరమేష్ నాయి,గువ్వల గోపి,మరాటి రాకేష్,వడ్ల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అంబేద్కర్ యువ జన సంఘం అన్ని కమిటీలు రద్దు

మంగపేట,అక్టోబర్ 01(వార్త న్యూస్)ఈసంపెల్లి సురేందర్)



ములుగు జిల్లాలోని తెలం గాణ అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ మండల గ్రామ కమిటీలు అన్నిటిని రద్దు చేస్తున్నట్లు ఆ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు నక్క బిక్షపతి మంగళవారం ఓ పేపర్ విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశాల మేరకు ములుగు జిల్లాలోని డివిజన్ అన్ని మండలాల గ్రామ కమిటీలను రద్దు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు నక్క బిక్షపతి తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకు పోయేలా నూతన కమిటీలను రానున్న రోజు లలో వేస్తామని అప్పటి వరకు ఎలాంటి కమిటీలు లేవని అన్నారు. త్వరలో డివిజన్ మండల గ్రామ స్థాయిలలో కమిటీలను బలోపేతం చేయడం కోసం సంఘం నాయకులు ముం దుకు రావాలని జిల్లా అధ్య క్షుడు నక్క బిక్షపతి అన్నారు..

## నూతన ఎస్సైని సన్మానించిన బీజేపీ నాయకులు



శ్రీరంగాపూర్ మండల మీ వార్త :

శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి నూతనంగా విచ్చేసిన ఎస్సై రామకృష్ణ భారతీయ జనతా పార్టీ మండల నాయకులు కార్యకర్తలు శాలువతో సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమనికీ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ వెంకట్రాంరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు జగదీశ్వర అయ్యా జనరల్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ బీజేవైఎం అధ్యక్షుడు నరేష్ యాదవ్ మాజీ మండల అధ్యక్షుడు వెంకటస్వామి రాములు బిజెపి కార్యకర్తలు ఎల్ల స్వామి మోహన్ రాజ్ నవీన్ పవన్ పాల్గొన్నారు

## తెలంగాణ గౌడ సంఘం

# మండల అధ్యక్షుడిగా వేణుగోపాల్ గౌడ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అక్టోబర్ 01 (మీవార్త)

తెలంగాణ గౌడ సంఘం కాజిపేట మండల అధ్యక్షులుగా నర్మెట వేణుగోపాల్ గౌడ్ ను నియమిస్తూ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్లి ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ లో ఉన్నటువంటి గౌడ కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నటువంటి సేవలను గుర్తించి తెలంగాణ గౌడ సంఘం కాజిపేట మండల అధ్యక్షులుగా నర్మెట వేణుగోపాల్ గౌడ్ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ మాట్లాడుతూ గౌడ కుల అభివృద్ధికి , తెలంగాణ గౌడ సంఘం ఆశయాలకు, లక్ష్యాలకు, సంక్షేమం కోసం మరియు గౌడులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి కృషి చేస్తానని, నాపై నమ్మకం తో నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల భరత్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నారగోని కుమారస్వామి గౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బయ్యాగోని కుమారస్వామి గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్, గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నాగపూరి రాజయ్య గౌడ్, జనగాం రమేష్ గౌడ్, హరీష్ గౌడ్, బుర్ర శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విదేశాలలో పని చేయుట కొరకు ఉపాధి అవకాశం

జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రజని కిరణ్

ఉమ్మడి ఆదిలాబాద్ ( మీ వార్త జిల్లా ప్రతినిధి)అక్టోబర్,01,2024:

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (టి.ఓ.ఎం.సి.ఓ.ఎం.), తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద రిజిస్టర్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ ద్వారా నైపుణ్యం కలిగిన, సెమీ స్కిల్డ్ కార్మికులకు విదేశీలలో ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రజని కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. టి.ఓ.ఎం.సి.ఓ.ఎం. గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, హంగేరి, జపాన్, పోలాండ్, రొమేనియా, యు.కె. యు.ఎ. ఈ., సౌది వంటి వివిధ దేశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ నమోదిత ఏజెన్సీలతో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుందని, యు.ఎ.ఈ.లో బైక్ రైడర్స్ (డెలివరీ బాయ్స్) కు అధిక డిమాండ్ ఉందని, అభ్యర్థులు ప్రభుత్వంచే జారీ చేయబడి కనీసం 3 సం?లు పూర్తి అయిన ద్విచక్ర వాహన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి 21-40 సం?ల మధ్య వయస్సు ఉండాలని తెలిపారు. ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో, సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్మెంట్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ నవీకరించిన రెస్యూమ్ను tomcom.resume@gmail.com ఈ-మెయిల్ చేయాలని, ఇతర వివరాల కొరకు ఆన్లైన్లో www.tomcom.telangana.gov.in వెబ్సైట్లో సంప్రదించవచ్చని, 9440051285, 9440048500, 9701040062, 9440051452 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.



## పెబ్బేరు పట్టణ కేంద్రంలో వివిధ శుభకార్యాలలో పాల్గొన్న: డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు.

పెబ్బేర్ మీ వార్త :



పెబ్బేరు పట్టణ కేంద్రంలోని పల్లపురెడ్డి రాంరెడ్డి ఫంక్షన్ హాల్ నందు మాజీ ఎంపీపీ శోబారాందేవ్ రెడ్డి మనవరాలు బర్తడే వేడుకు హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. శ్రీ రంగాపురం పట్టణ కేంద్రానికి చెందిన ఖాదర్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి గారు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్,రాంపురం సహదేవుడు, బున్యదిపురం నరేందర్, కంచిరావుపల్లి జైపాల్ రెడ్డి తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, విజయ్ గౌడు,ఆశన్న నాయుడు కృష్ణయ్య, ఎం.డి .ముస్తుక్,రాజు రెడ్డి సురేష్, పిఆర్వోఓ దాశరాజుల భాస్కర్, రాముడు గంధం అంజి, సోషల్ మీడియా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల ద్వారా ఉపాధి

# హామీ పనుల తీర్మానాన్ని ఎంపిక చేయాలి



ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు.

మీ వార్త పరకాల ప్రతినిధి

గ్రామసభల ద్వారా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను గ్రామ సభల ద్వారా తీర్మానం చేసి అమలు చేయాలని మండల ప్రజా పరిషత్ అధికారి పెద్ద ఆంజనేయులు అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు జాతీయ ఉపాధి హామీ 2025 -26 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్ ప్రణాళిక పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 10 గ్రామాల్లో కార్మిక బడ్జెట్ను తయారు చేయుటకు గ్రామ సభల్లో ఉపాధి పనులను ఎంపిక చేయాలని అన్నారు. రాబోవు రోజుల్లో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో రెండు లక్షల, 74 వేల 418 దినాలు వాటికి సరిపోను పనులను గుర్తించి కూలీల ఖర్చు కింద 8 కోట్ల 33 లక్షల 80 వేల రూపాయల బడ్జెట్ను అంచనా వేయాలని తెలిపారు. ఈనెల 2 న, మండలంలోని అన్ని గ్రామాల్లో లేబర్ కొరకు ప్రణాళిక విధానాన్ని గ్రామ సభలో నిర్వహించి ఏ ఏ పనులను చేపట్టాలని ఉపాధి హామీ పథకం ద్వారా తీర్మానం చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనుల్లో అధికారులు, సిబ్బంది ఎలాంటి అలసత్వం వహించరాదని, ఉపాధి హామీ కార్మికులకు పనులపై అవగాహన కల్పించి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ భాస్కర్, ఏపీఓ ఇందిరా ,టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు




శ్రీరంగాపూర్ మండల మీ వార్త :

శ్రీరంగాపూర్ మండలం కంబాలపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో తెలంగాణ పూల పండుగ ఈరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఏర్పాటు చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో పాఠశాలలోని చిన్నారులు, మరియు ఉపాధ్యాయులు మరియు టీచర్స్ బతుకమ్మలతో ఆడి పాడి అంగరంగ వైభవంగా బతుకమ్మలను చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులతోపాటు టీచర్స్, మరియు ఉపాధ్యాయులు అలాగే మాజీ విద్యా కమిటీ చైర్మన్ విష్ణువర్ధన్ పాల్గొనడం జరిగింది

## మెడికల్ సీట్ సాధించిన నిరుపేద విద్యార్థి మోక్షిత్ కుమార్.

ఈ వార్త పరకాల ప్రతినిధి



జాతీయస్థాయిలో నీట్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడికల్ సీట్ పొందిన పల్లెర్ల మోక్షిత్ కుమార్ ను మంగళవారం గ్రామస్తులు, తల్లిదండ్రులు పల్లెర్ల విద్యాసాగర్ -గీతారాణి అభినందించారు. ఈ సందర్భంగా మెడికల్ సీట్ సాధించిన మోక్షిత్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని నాగారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి వరకు చదివి, ఇంటర్మీడియట్ వేలేరు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో పూర్తిచేసి నీటి ప్రవేశ ఫలితాలలో రామగుండం సింగరేణి మెడికల్ కళాశాలలో సీటు వచ్చిందని తెలుపుతూ తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా వైద్య విద్యను అభ్యసించి నిరుపేదల ఆరోగ్య కొరకై సేవ చేస్తానని అన్నారు.

# డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత




**సమాజ సేవలో, ఆర్థిక సహాయం అందజేయడంలో తనకు తానే సాటి డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు**

**డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దశదినకర్మకు రైస్ బ్యాగ్ అందజేత**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో అనారోగ్యంతో 14వ వార్డులో మోదాల శమ్మమ్మ, చనిపోవడం జరిగింది. విషయం, మనవడు మోదాల నవీన్, కుటుంబానికి మేమున్నామని ధైర్యం చెప్పి డి ఎస్ ఆర్ టెస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు తన వంతు సహాయంగా రైస్ బ్యాగ్ ఆకుటుంబానికి అందజేయడం జరిగింది. హుజూర్ నగర్ నియోజకవర్గంలో ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయలు అందిస్తూ,అత్యవసర సమయంలో ఎవరికి రక్తం అవసరమైన డి ఎస్ ఆర్ ట్రస్ట్ తరపున అందిస్తూ రోడ్డుప్రమాద బాధితులకు అండగా నిలుస్తూ మంచితనానికి మారుపేరుగా నిలుస్తూ ప్రజల మన్నలను అదరభిమానాలును దగ్గుపాటి బాబురావు పొందుతున్నాడు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ డిఎస్ఆర్ ట్రస్ట్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న తనకు అంబేద్కర్,మదర్ తెరిస్సాలు ఆదర్శమని భవిష్యత్తులో కూడా ట్రస్ట్ తరపున సేవ కార్యక్రమాలు తప్పకుండా నిర్వహిస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడ్డమే తన వ్యక్తిత్వం అని, పుట్టినప్పుడు ఏమి తీసుకురాము,పోయేటప్పుడు మంచి పేరు తప్ప ఏమి తీసుకుపోము అని బాబురావు అన్నారు. ఈ కార్యక్రమాల్లో,నెమ్మోజు చంటి, గొర్రె వీరబాబు, తుపాకుల శ్రీను, అలవాల నరేష్, గోవిందు కొండలు, రాళ్ళబండి మంగమ్మ, పెద్దారపు సాయమ్మ, మోదాల నవీన్ పాల్గొనడం జరిగింది

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు

**రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్**

**ఉమ్మడి ఆదిలాబాద్( జిల్లా ప్రతినిధి )తేదీ,01అక్టోబర్.**

సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలియజేసారు. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియుల ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు అక్టోబర్ ఒక్కటి నుండి పదకొండు వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత)బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని



అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు అక్టోబర్ ఒక్కటి నుండి పదకొండు వరకు కొనసాగుతాయని తెలిపారు.పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.

## పట్టణంలో వీధిలైట్లకు అంతరాయం కలగకుండా చూడాలని వినతి.

**సిపిఎం పట్టణ కమిటీ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్.**

**మీ వార్త పరకాల ప్రతినిధి**



పట్టణంలో వీధిలైట్లకు అంతరాయం కలగకుండా చూడాలని మంగళవారం సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి ప్రధాన వీధుల గుండా సెంట్రల్ లైటింగ్ అంతరాయం లేకుండా వీధి దీపాలు వెలిగేలా చూడాలని అన్నారు. పట్టణంలోని 22 వార్డుల్లో ప్రతి వీధి ఉన్న వీధిలైట్ల తో పాటు డ్రై సైడ్ కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారం ఎప్పటికప్పుడు తొలగించేలా చొరవ చూపి నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరగా స్థానిక మున్సిపల్ కమిషనర్ పట్టణంలో ప్రతి వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పాలకుల ,అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు మడికొండ ప్రశాంత్, ఈశ్వర్, సాయి తేజ, శివ, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కన్వీనర్ జన్నె మొగిలి**

**చిట్యాల అక్టోబరు 01 (మీవార్త)**

స్థానిక సంస్థల్లో బిజెపి జెండా ఎగరాలని సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ జన్నె మొగిలి అన్నారు.

చిట్యాల మండల కేంద్రంలో బిజెపి చిట్యాల మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ జన్నె మొగిలి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అత్యధిక బిజెపి సభ్యత్వ నమోదు చేయాలని ప్రజల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై పరిపాలనపై ఇంకా విశ్వాసం పెరిగిందని ప్రతి ఒక్క భారతీయుడు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నాడని వారందరినీ కలిసి భారతీయ జనతా పార్టీ కుటుంబంలోకి రావాలని అందరిని ఆహ్వానించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మద్దతు నివ్వాలని మన మద్దతు ఇంకా పెరిగితే ప్రపంచంలోనే అత్యుత్తమ స్థానానికి మన భారతదేశాన్ని తీసుకుపోయే ఘనత ఒక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కే ఉన్నదని కావున ప్రతి ఒక్కరూ కూడా బిజెపి సభ్యులుగా చేరాలని అన్నారు

అదేవిధంగా చేస్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అత్యధిక స్థానాలు గెలుపొందాలని అందులో భాగంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు గజనాల రవీందర్. యువమోర్చా మండల అధ్యక్షులు మైదం శ్రీకాంత్ .ఎస్సి



మోర్చజిల్లా కార్యదర్శి కెంసరపు ప్రభాకర్ .శక్తి కేంద్రా ఇన్చార్జిలు చింతల రాజేందర్. చెన్నవేణి సంపత్ . సారంగపాణి .తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు.



**మీ వార్త పరకాల ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 2 నుండి బతుకమ్మ ,దసరా సెలవులను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు బుధవారం నుండి 12 రోజులు సెలవులు ప్రకటించడంతో ముందస్తుగా మంగళవారం ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా ఏర్పాటు చేసి ఆటపాటలతో అలరించారు .ఎస్ఆర్ పాఠశాలలో పట్టణంలోని స్థానిక ఎస్సార్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ శ్రీ ఆధ్వర్యంలో ..... ముందస్తు బతుకమ్మ సంబరాలను ఏర్పాటు చేయగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ శ్రీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టత గురించి తెలియజేశారు. ఈ బతుకమ్మ సంబరాల్లో ఉపాధ్యాయులు, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రతన్ ప్రసాద్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేద స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు....



**మీ వార్త పరకాల ప్రతినిధి**

శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామంలోని శ్రీవేద పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాలలోని బతుకమ్మలను తయారుచేసి బతుకమ్మ ఆటపాటలతో కోలాటాలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవ పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రియాంక, వేద, కీర్తి రెడ్డి, సల్మా తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి వైస్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు.



**మీ వార్త పరకాల ప్రతినిధి**

శాయంపేట మండల సీఐ రంజిత్ రావు, శాయంపేట బ్యాంక్ మేనేజర్ గార్లను పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్(బుజ్జన్న) మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇట్టి సందర్భంలో వైస్ చైర్మన్ గా బాధ్యతలు పొందిన మారపల్లి రవీందర్(బుజ్జన్న)కు సిఐ బ్యాంకు మేనేజర్ స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో శాయంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి నాయకులు హైదర్ కట్టయ్య మారపల్లి బాబు పాల్గొన్నారు.

పట్టణంలో వీధిలైట్లకు అంతరాయం కలగకుండా చూడాలని వినతి.

## సిపిఎం పట్టణ కమిటీ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్.



**మీ వార్త పరకాల ప్రతినిధి**

పట్టణంలో వీధిలైట్లకు అంతరాయం కలగకుండా చూడాలని మంగళవారం సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి ప్రధాన వీధుల గుండా సెంట్రల్ లైటింగ్ అంతరాయం లేకుండా వీధి దీపాలు వెలిగేలా చూడాలని అన్నారు. పట్టణంలోని 22 వార్డుల్లో ప్రతి వీధి ఉన్న వీధిలైట్ల తో పాటు డ్రై సైడ్ కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారం ఎప్పటికప్పుడు తొలగించేలా చొరవ చూపి నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరగా స్థానిక మున్సిపల్ కమిషనర్ పట్టణంలో ప్రతి వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పాలకుల ,అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు మడికొండ ప్రశాంత్, ఈశ్వర్, సాయి తేజ, శివ, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తున్న ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా అక్టోబర్ 01 మీవార్త

ములుగు జిల్లాలోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు అనంతరం ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని బిక్షపతి అన్నారు ములుగు పట్టణంలో నిరుపేదలు 30 సంవత్సరాల నుండి కిరాయి ఇంటిలో నివసిస్తున్నారు కనీసం ఇంటి కిరాయి కట్టే పరిస్థితులు లేరు కనీసం ఉండడానికి గూడు కావాలి అని వారన్నారు గత ప్రభుత్వం ములుగు పట్టణంలో 10 సంవత్సరాల క్రితం 100 ఇండ్లు మంజూరు చేసినారు గతంలోనే టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించినాము అయినా టిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు ఇవ్వలేదు ఇప్పటివరకు అధికారులు చెబుతున్న ప్రకారం 35 ఇండ్లు పూర్తి అయినాయని గతంలో అన్నారు 10 సంవత్సరాల నుండి 100 ఇండ్లు కూడా పూర్తి చేయలేదు ఇది పరిస్థితి ఈ ప్రభుత్వమైన అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ముంజల బిక్షపతి గౌడ్ పూర్తయిన 35 ఇండ్లు అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశామని వారు తెలిపారు వారి వెంట తదితరులు పాల్గొన్నారు ఝాన్సీ మునిసి బేగం

## హైస్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు



చిట్యాల అక్టోబరు 01 (మీవార్త)

చిట్యాల ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించామని ఇంచార్జ్ ప్రధానో ఉపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి తెలిపారు తెలంగాణ సంస్కృతికి ఆచార వ్యవహారాలకు ప్రతీక ఈ బతుకమ్మ సంబరాలు అని మాట్లాడడం జరిగింది ప్రపంచంలో పూలనే దైవంగా కొలిచే మహోన్నతమైన పండగ బతుకమ్మ అని కొనియాడడం జరిగింది ఈ బతుకమ్మ పండుగ ఆడపిల్లల పండగ అని తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను పూజించే సంస్కృతి తెలంగాణకే తలమాణికమని వారున్నారు. ఈ కార్యక్రమంలో నీలిమారెడ్డి .సరళ దేవి సుజాత. విజయలక్ష్మి. కల్పన. బుజ్జమ్మ .లలిత. బొమ్మ రాజమౌళి. బుర్ర సదయ్య. రామనారాయణ ఉస్మానాలి గడ్డం శంకర్ .పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి. భాస్కర్ .తదితరులు పాల్గొన్నారు

## నీతిమాలిన కుక్కలు..కేటీఆర్, హరీష్ రావులు

-మంత్రి కొండా సురేఖమ్మపై పనికిమాలిన ట్రోలింగ్ లా..!

-పద్ధతి మార్చుకోకపోతే బట్టలూడదీసి కొడతాం

-బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ హెచ్చరిక

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అక్టోబర్ 01 (మీవార్త)



నీతిమాలిన కుక్కలు కేటీ రామారావు, హరీష్ రావులని మంత్రి కొండా సురేఖమ్మపై పనికిమాలిన ట్రోలింగ్ లు చేస్తూ..అవమానపరిచే విధంగా వ్యవహరిస్తూ..మహిళా లోకాన్ని కించపరుస్తున్న కేటీ రామారావు, హరీష్ రావులు పద్ధతి మార్చుకోకపోతే రోడ్డుపై బట్టలూడదీసి కొడతామని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బహుజన ముద్దుబిడ్డ, పేద ప్రజలకు సేవ చేయడంలోనే దైవత్వం దాగి ఉందని భావించి.. నిరంతరం ప్రజాసేవకే అంకితమైన మంత్రి కొండా సురేఖమ్మ సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంత్రిగా కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంలో ఎంపీ రఘునందన్ రావు మంత్రి సురేఖమ్మను తోబుట్టుగా భావించి..మంచి హృదయంతో గౌరవంగా దండ వేస్తే..ఆ సందర్భాన్ని..ఈ నీతిమాలిన కుక్కలు అసభ్యకరంగా ట్రోల్ చేస్తూ..అగౌరవ పరచడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ బీఆర్ఎస్ నీతిమాలిన కుక్కలు చేసిన ట్రోలింగ్ లు బాధాకరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేటీ రామారావు, హరీష్ రావులు పద్ధతి మార్చుకోకపోతే బీసీ సమాజం, మహిళలోకం చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు.

## సొంత ట్రాక్టర్ తో గ్రామపంచాయతీలో పనులకు శ్రీకారం

ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది గ్రామాలలో నూతన ఉత్తేజం

సొంత ట్రాక్టర్ తో లింగగిరి గ్రామంలో పనులు చేపట్టిన చలమల రాఘవయ్య



గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది గ్రామాలలో నూతనంగా సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది ఇదే క్రమంలో బరిలో ఉండే అభ్యర్థులు తమదైన శైలిలో గ్రామాలలో వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు ఒకపక్క అభివృద్ధి ప్రదాత రాష్ట్ర మంత్రివర్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇక్కడ నుండి ప్రాతినిధ్యం వహించడం పట్ల పోటీ చేసే అభ్యర్థులు ఇంకా ఉత్సాహం పెరిగింది ఈ నేపథ్యంలో మంగళవారం హుజూర్నగర్ మండలంలోని లింగగిరి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగ్రామానికి చెందిన చలమల రాఘవయ్య గ్రామపంచాయతీ ట్రాక్టర్ రిపేర్ లో ఉన్నందున సొంత ట్రాక్టర్ తో గ్రామంలో పేరుకుపోయిన చెత్తను సొంత ట్రాక్టర్ తో క్లీన్ చేసి పరిశుభ్రత కార్యక్రమం కు శ్రీకారం చుట్టడం పట్ల గ్రామస్తులు రాఘవయ్యను అభినందిస్తున్నారు

# మతోన్మాద బిజెపి విధానాలను తిప్పి కొట్టాలి





సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అక్టోబర్ 01 (మీవార్త)

బిజెపి మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని దేశాభివృద్ధికి ప్రజా ప్రయోజనాలకు తీరని నష్టం చేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు మంగళవారం రోజున భూపాలపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ భూపాలపల్లి పట్టణ జోన్స్ ప్రథమ మహాసభలు జరిగాయి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య జెండా ఆవిష్కరణ చేశారు. సిపిఎం పార్టీ భూపాలపల్లి పట్టణ జోన్స్ ప్రథమ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరై బందు. సాయిలు మాట్లాడుతూ బిజెపి మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజా ప్రయోజనాలకు దేశ అభివృద్ధికి తీరని నష్టం చేస్తుందనీ, బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి దళితులు ఆదివాసులు కార్మికులు పేద ప్రజలపై అమానుషమైన దాడులు దౌర్జన్యాలు కొనసాగిస్తూ హింసను ప్రజలలో ప్రేరేపిస్తుందని అటువంటి బిజెపి విధానాలను తిప్పికొట్టాలని ప్రతినిధులకు సూచించారు, అదేవిధంగా బిజెపి గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు, యుపిఏ 2 గవర్నమెంట్ లో సిపిఎం పార్టీ కృషితో అటవీకుల చట్టం తీసుకువచ్చి అనేక కుటుంబాలకు పట్టాలు రావడానికి కారణమైందని అదేవిధంగా ఉపాధి హామీ చట్టం ద్వారా పల్లె నుంచి పట్టణానికి వలసలు వెళుతుండగా పనిగ్యారంటీ చట్టాన్ని తీసుకొచ్చి ఎంతోమంది పేద ప్రజల ఆకలిని తీర్చిందని అటువంటి చట్టాన్ని బడ్జెట్లో కోతలు విధిస్తూ బిజెపి పేద ప్రజల కడుపు కొడుతుందని ఆయన మండిపడ్డారు, ప్రభుత్వంలో ప్రభుత్వాధికారులలో జవాబుదారితనాన్ని పెంచడానికి అవినీతి అక్రమాలను జరగకుండా నిరోధించడానికి సమాచార హక్కు చట్టం తీసుకువచ్చిన ఘనత సిపిఎం పార్టీది అని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య సిపిఎం పార్టీ సభ్యులు ఆకుదారు రమేష్, గడప శేఖర్, మేకల మహేందర్, నూనెటి నరేష్, సినిమాల రవికుమార్ , ఎండి పెద్ద చిన్న రజాక్, బి బిక్షపతి, ఓదెల్, విజయలక్ష్మి, రజిని, ఉష, రోజా, తదితరులు ఈ మహాసభలలో పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండ సురేఖ

నగర మేయర్, జిల్లా కలెక్టర్, సిపి, లతో కలసి సంబంధిత అధికారులతో ఏర్పాట్ల పై సమీక్షించిన మంత్రి....

వరంగల్, 1 అక్టోబర్ 2024 :

బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జిడబ్ల్యూ ఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో రంగలీల మైదానం (ఉర్సు గుట్ట) కరీమాబాద్ ప్రాంతం లో సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినం సందర్భం గా నిర్వహించిన సమావేశానికి మంత్రి శ్రీమతి కొండా సురేఖ ముఖ్య అతిథి గా హాజరై నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి నగర పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జిల్లా కలెక్టర్ డా సత్య శారద బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే లతో కలసి సమీక్షించి సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని,ఆయా పనులు వేగవంతంగా చేపట్టి బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ ఆట స్థలాల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయాలని మునిసిపల్ అధికారులను సూచించారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలిలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.

తగినంత లైటింగ్ పారిశుద్ధ్యం మంచినీటి సౌకర్యం , సీటింగ్ ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చేలా టిఎస్ఆర్టిసి ద్వారా బస్సుల ఏర్పాటు, పార్కింగ్ , వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్సు , అగ్నిమాపక యంత్రం ఏర్పాటు, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన అంతర్గత రహదారులలో గుంతలను పూడ్చాలన్నారు.

ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అంకిత భావంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అన్ని విభాగాల అధికారుల సహకారంతో పండుగల ఏర్పాట్లను విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ ఆయా విభాగాలతో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి తగు సూచనలు చేయడం జరిగిందని లైటింగ్ డస్టింగ్ బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో గుర్రపు డేక్క తొలగింపు గతంలో మాదిరిగా ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్లు ఏర్పాట్లు చేయడం తో పాటు సద్దుల బతుకమ్మ పండుగ వరకు గుర్రపు డెక్క సకాలంలో తొలగింపుతో పాటు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయుటకు జీ డబ్ల్యూ ఎం సి ముందుకు వెళు తున్నదని, మంత్రివర్యుల సూచన మేరకు బల్దియా తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను సమీక్షించుకొని ఏమైనా అసంపూర్తి గా మిగిలియున్న పనులు ఉంటే కమీషనర్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటారని బల్దియా తరపున అదనపు ఏర్పాట్లు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని నగర పరిధిలోని చెరువుల వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వేగవంతం గా పూర్తి చేయుటకు అధికారులకు సూచనలు చేశారని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ దసరా నిర్వహించుకొనుటకు శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బల్దియా సంబంధిత శాఖల అధికారులతో ఆయా పనులు త్వరితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మ రవి, డిసిపి సలీమా, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి పోలీస్, ఇరిగేషన్ ఎన్పీడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల అధికారులు, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్, గుండు పూర్ణచందర్, మధుసూదన్ రాం మూర్తి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి కొండా సురేఖ పై అభ్యంతరకర పోస్టులను నిరసిస్తూ శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతల దిష్టిబొమ్మల దగ్ధం

కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావుల దిష్టిబొమ్మలు దగ్ధం

కూకట్పల్లి ప్రతినిధి రవీందర్ రెడ్డి అక్టోబర్ 1 మీ వార్త




ఫోటోలపై మహిళలు చెప్పుతో కొడుతూ దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన మహిళా కాంగ్రెస్ నేతలు

రాష్ట్ర దేవాదాశాఖ మంత్రివర్యులు కొండా సురేఖ పై బిఆర్ఎస్ నేతలు సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావుల దిష్టి బొమ్మలు దగ్ధం చేశారు. కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు అక్కడికి చేరుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు కేటీఆర్, టి. హరీష్ రావుల దిష్టిబొమ్మలు దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి తో పాటు మహిళా నేతలు మాట్లాడుతూ తెలంగాణ బీసీ ఆడబిడ్డ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ కు రఘునందన్ రావు (బీజేపీ ఎంపీ మెదక్ )మెడలో దండ వేశాడని కళ్యాణ్ లక్ష్మి డబ్బులు ఇచ్చారా అని ఎగతాళి చేసి అవమానించిన కేటీఆర్, హరీష్ రావు దిష్టిబొమ్మల దహన సంస్కారం చేసినట్లు తెలిపారు. అంతేగాక వారికి ప్రజలు రాజకీయ కోరికట్టిన బుద్ధి రాలేదని, అందుకే వారికి రాజకీయ సంతాపం తెలిపినట్లు తెలిపారు. తెలంగాణ బడుగు బలహీనవర్గాల జరిగిన మహిళా అవమానానికి మహిళలు టిఆర్ఎస్ నేతలను చెప్పుతో కొట్టే పరిస్థితి వచ్చిందన్నారు. కెసిఆర్, హరీష్ రావు కేటీఆర్ లు బడుగు బలహీన వర్గాల ఆగ్రహానికి గురి కావద్దని హెచ్చరించారు. మహిళల గురించి బలుపు మాటలు మాట్లాడి ఓడిపోవడం జరిగింది ఓడిపోయిన సిగ్గు శరం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణింద్ర గారు, రేష్మ 114 డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ , మేకల మైకల్, లక్ష్మీనారాయణ నల్లికాంత్, రాజ ముదిరాజ్, శ్రీకాంత్ గుప్తా, శ్రీధర్ చారి, సోను, సతీష్, మహిళా డివిజన్ నాయకురాలు సంధ్య, పొన్నం రజిత, జోజమ్మ, మారుతి, యమునా,సుందరి, విజయలక్ష్మి, మమత, రమ్య, మరి మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు

## బతుకమ్మ చెరువు పనులను పర్యవేక్షించిన : సీఐ రంజిత్ రావు

శాయంపేట : మీ వార్త న్యూస్



శాయంపేట మండల కేంద్రంలో ఈరోజు నుండి జరగనున్న బతుకమ్మ చెరువు పాలకుంట వద్ద పనులను పర్యవేక్షిస్తున్న స్థానిక సీఐ రంజిత్ రావు , పరకాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ (బుజ్జన్న) , శాయంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి , పంచాయతీ సెక్రెటరీ రత్నాకర్ ఎమ్మార్వో సత్యనారాయణ , కాంగ్రెస్ పార్టీ నాయకులకు హైదర్ కట్టయ్య ,బాబు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం రవాణా టెండర్లు

**ఉమ్మడి జిల్లాలో ఒకరూలు వనపర్తికి మరో రూలు**

**కొరవడిన కలెక్టర్ పర్యవేక్షణ**

**పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం**

**బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

వనపర్తి (మీ వార్త):

వనపర్తి జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం రవాణా టెండర్లు కేటాయిస్తున్నారని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు.మంగళవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం రవాణా కొరకు టెండర్లు ఆహ్వానించిందని,అయితే కొన్ని కారణాల వల్ల జిల్లాలోని కొత్తకోట, పెబ్బేరు సెక్టారుకు సంబంధించిన టెండర్లు రద్దు చేసి మళ్లీ రీ టెండర్లకు నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. దీనికి సంబంధించి కొత్తకోట సెక్టారుకు 2, పెబ్బేరు సెక్టారుకు 3 దాఖలు కాగా మంగళవారం వాటిని ఓపెన్ చేశారన్నారు.నిబంధనల ప్రకారం దాఖలు చేసిన వాహనాలకు సంబంధించిన పత్రాలను అడిషనల్ కలెక్టర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు సమక్షంలో రోడ్డు రవాణా అధికారి పరిశీలించాలన్నారు.కానీ ఫారం %దీ% 24 కు సంబంధించిన కొన్ని పత్రాలు నాగర్ కర్నూలు జిల్లా ఆర్టీవో ముద్ర వేసి ఇచ్చారని, కానీ సంతకం లేదన్న కారణంతో వనపర్తి ఆర్టీవో అభిప్రాయం తీసుకోకుండానే జిల్లా మేనేజర్ ఇర్ఫాన్ పెబ్బేరు ,కొత్తకోట సెక్టార్లకు సంబంధించిన ఒక్కో టెండర్ ఫారం రద్దు చేశారని మండిపడ్డారు.నాగర్ కర్నూలు,కల్వకుర్తి, అచ్చంపేట తదితర ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన పత్రాలు సమర్పిస్తే అక్కడ ఆమోదించారని, వనపర్తి జిల్లాలో మాత్రం ఎందుకు రద్దుచేశారో చెప్పాలన్నారు. కీలకమైన శాఖలపై కలెక్టర్ పర్యవేక్షణ కొరవడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలైనా కొన్ని శాఖల అధికారులు మాత్రం బిఆర్ఎస్ నాయకుల ఒత్తిడికి తలొగ్గి నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని ఆరోపించారు.పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్



ఇర్ఫాన్ అవినీతి అక్రమాలపై సాక్ష్యాధారాలతో సహా రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్,మహిందర్ నాయుడు, శివ గౌడ్, మ్యాదరి రాజు, గ్రాడ్యుయేట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నల్లవెల్లి భరత్, గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్,తెలంగాణ విద్యార్థి పరిషత్ అధ్యక్షుడు రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్నగర్ లో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు.







హుజూర్నగర్ : స్థానిక గ్రీన్ఉడ్ పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను భావి తరాలకు అందించడం లో గ్రీన్ఉడ్ పాఠశాల ముందుంటుంది అని మరోసారి రుజువైంది, ఈ పండుగ లో భాగంగా బంతిపూలు, తంగేడు పూల తో బతుకమ్మను అలంకరించారు, చిన్నారులు సాంప్రదాయ వేషధారణలతో అలరించారు, దీనిలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తుమ్మా లూర్దు మరెడ్డి మాట్లడుతూ గ్రీన్ఉడ్ పాఠశాల చదువు తో పాటు పండుగల యొక్క ప్రాముఖ్యత, గొప్పతనాన్ని, సంస్కృతిని ముందు తరాలకు అందించడం లో గ్రీన్ఉడ్ పాఠశాల ఎపుడూ ముందు ఉంటుంది అని పేర్కొన్నారు, ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తుమ్మా సరిత, కరస్పాండెంట్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ రాజారెడ్డి. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ..

**బతుకమ్మతో విశ్వవ్యాప్తమైన తెలంగాణ సంస్కృతి..**

**అధికారికంగా పండగ నిర్వహణ కెసిఆర్ ఘనతే..**

**బతుకమ్మ, దేవినవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి..**

**ప్రజలందరికీ బతుకమ్మ, శరన్నవరాత్రుల శుభాకాంక్షలు..**

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి**

సూర్యాపేట అక్టోబర్ 01:(మీ వార్త)

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్



రెడ్డి అభివర్ణించారు. బుధవారం పెత్ర అమావాస్యతో ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలతో పాటు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ తెలంగాణ ఉద్యమంతో కండాంతరాలకు విస్తరించిందని తెలిపారు. సాధించిన తెలంగాణలో బతుకమ్మను అధికారికంగా నిర్వహింకునేలా చేసిన ఘనత ఆనాటి మన ముఖ్యమంత్రి కేసీఆర్ కె దక్కుతుందన్నారు. ఆనాటి నుంచే బతుకమ్మ పర్వదినాన్ని అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. అందులో భాగంగానే ప్రతి బతుకమ్మ పండుగకు రాష్ట్రవ్యాప్తంగా ఆడపడుచులకు పెద్దన్నగా బతుకమ్మ కానుకగా చీరలు పంపిణీ చేసి.. తెలంగాణ మహిళల పట్ల కెసిఆర్ కు ఉన్న ఆదరాభిమానాలను చాటుకున్నారన్న విషయాన్ని గుర్తు చేస్తూ ప్రజలందరికీ ఆయన బతుకమ్మ, దేవీ శరన్నవరాత్రోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# పేద ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వం కాంగ్రెస్

పేద ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గార్లు అన్నారు. రఘునాథపల్లి మండలం ఖిలషాపూర్ రోడ్ లోని ASR గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాల కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథల్లి మండలానికి సంబందించిన 79మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 79లక్షల 09వేల 164రూపాయల విలువగల చెక్కులను, అలాగే 13మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 4లక్షల 36వేల విలువగల చెక్కులను మరియు లింగాల ఘనపూర్ మండలానికి సంబందించిన 4గురు కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 4లక్షల 464రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే విద్యుత్ శాఖ ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన వారి 5 కుటుంబాలకు ఒక్కొక్కరికి 5లక్షల చొప్పున మొత్తం 25లక్షల రూపాయల విలువగల చెక్కులను ఎంపీ, ఎమ్మెల్యే గారు లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.... పేద ప్రజలకు అండగా నిలవడమే కాదు వారి అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. అక్టోబర్ 3నుండి రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. దసరా నాటికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయాన్ని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ పాలకులు వేల ఎకరాల భూములను కబ్జా చేశారాని, వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఒకే కుటుంబం చేతిలో తెలంగాణ నాశనం అయిందని, అధికారం అడ్డుపెట్టుకొని అహంకారంతో అవినీతికి పాల్పడితే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని నిరూపితం అయిందని అన్నారు. మీ అందరి సహకారంతో ప్రజలు కోరుకునే విధంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ..... రాష్ట్రంలో అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా పాలన లక్ష్యమని



తెలిపారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా పేద ప్రజల సంక్షేమానికి ఆటంకం కలగకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ) రోహిత్ సింగ్, ఎమ్మార్వో, ఎంపిడివో, విద్యుత్ శాఖ డీఈలు, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత శుభ్రత లో దంతాల ఆరోగ్యం చాలా ముఖ్యం:

**ఏ.జి.యం. మహమ్మద్ నూర్ అలీ**

**మంచి ఆరోగ్యం, జీవితానికి ఒక గొప్ప వరం:**



ఉప్పల్ (మీ వార్త):

రామంతాపూర్ శ్రీ చైతన్య పాఠశాలలో హెల్త్ ఇండియా కార్యక్రమంలో భాగంగా డా. కసిరెడ్డి శ్రవణ్, డా.అనుష, గ్లో-డెంట్ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ గూడ జోన్ ఏ.జి.యం. మహమ్మద్ నూర్ అలీ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన దంతాలు, ఆరోగ్యకరమైన శరీరానికి ముఖ్య లక్షణమని సూచించారు. రామంతపూర్ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్య లక్ష్మి మాట్లాడుతూ వ్యక్తి గత శుభ్రతలో దంతాల ఆరోగ్యం చాలా ముఖ్యమని, నోటి శుభ్రత పై శ్రద్ధ పెట్టాలని విద్యార్థులకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమం లో జోన్ కో ఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, డీన్ నాగరాజు, ఇంచార్జులు కనకయ్య, అరుణ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజూర్నగర్ మండలకార్పెంటర్స్ యూనియన్ ప్రమాణస్వీకారం మహొత్సవం



హుజూర్నగర్ పట్టణంలోనిశ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో హుజూర్నగర్ మండల కార్పెంటర్స్ యూనియన్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గౌరవ అధ్యక్షులు చేపూరినరసింహాచారి రాగి శ్రీనివాసచారి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది యూనియన్ అధ్యక్షులుగా గోదురు బ్రహ్మాచారి వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దూజు సూర్యనారాయణ చారి ప్రధాన కార్యదర్శిగా దేశోజు ఉపేంద్ర చారి కోశాధికారిగా రాగి రాజశేఖర్ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వీరి చేత ప్రమాణ స్వీకార చేయించడం జరిగింది అనంతరం కార్యక్రమంలో మాట్లాడుతూ అందరం కూడా కార్పెంటర్ సమస్యల కోసం పోరాడుతామని తమ హక్కులు పోరాటం ద్వారా సాధించుకుంటామని ఐక్యంగా సంఘాన్ని ముందుకు తీసుకెళ్తామని వక్తలు తెలియజేశారు. అనంతరం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుండి ఆంజనేయస్వామి దేవాలయంవరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీపాది రంగయ్య చారి చామర్తి నాగాచారి రుద్రోజ్ శ్రీనివాసచారి బంగారు బ్రహ్మాచారి శ్రీనివాసచారి చింతూజుశివ చికాకుల అనిల్ దుర్గా చారి షేక్ అలీ శ్రీపాది నరసింహాచార సో రోజు శ్రవణ్ పాలోజు వీరాచారి లక్ష్మాచారి బ్రహ్మాచారి నారాయణ చారి వెంకటాచారి నాగేంద్ర చారి శంకరాచార తదితరులు పాల్గొన్నారు

## కాకతీయ హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు



చిట్యాల అక్టోబరు 01 (మీవార్త)

మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో ని విద్యార్థులు బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ మన తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మ వేడుకలను కాకతీయ హైస్కూల్లో విద్యార్థినిలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు నేటి నుండి ప్రారంభమయ్యే ఎంగిలి పూల బతుకమ్మతో మొదలు సద్దుల బతుకమ్మ వరకు జరిగే తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాలను చిట్యాల మండల ఆడపడుచులందరూ ఎలాంటి ఆటంకాలు లేకుండా ఘనంగా జరుపుకోవాలని వారు కోరుకున్నారు. అలాగే ఈ నెల 12వ తేదీన జరిగే దసరా పండుగను పురస్కరించుకొని ఈనెల 15వ తేదీన పాఠశాలకు హాజరు కాగలరు మరియు సెలవు రోజుల్లో బయట ప్రదేశాలకు వెళ్ళినప్పుడు మీ అమ్మానాన్నలతో కుటుంబ సభ్యులతో వెళ్లాలని సూచించారు ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులందరికీ బతుకమ్మ పండుగ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు

## దుర్గామాత అమ్మవారి తరలింపు..

సూర్యాపేట అక్టోబర్ 01:(మీ వార్త)



శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా 36వ వార్డులో కల్లూరి మురళి కృష్ణ, గాలి సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ మండపం వద్దకు దుర్గామాత అమ్మవారి విగ్రహాన్ని తరలించారు. సోమవారం రాత్రి అమ్మవారిని డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా మండపం వద్దకు తరలించారు. పది రోజులలో రోజు ఒక అలంకరణ చొప్పున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదా నవీన్, కిరణ్ కుమార్, మహేష్, రాకేష్, మధు, పవన్, సందీప్, సతీష్, బాలాజీ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## హరి హర వీరమల్లుతో ఇస్మార్ట్ భామ

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ హరి హర వీరమల్లు జ్యోతి కృష్ణ డైరెక్ట్ చేస్తున్నాడు. ఇటీవలే ఈ మూవీ చిత్రీకరణ విజయవాడలో షురూ అయిన విషయం తెలిసిందే. పవన్ ఓ వైపు డిప్యూటీ సీఎంగా తన విధులను చూసుకుంటూనే.. మరోవైపు బ్రేక్ టైంలో షూట్‌లో పాల్గొంటున్నట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయి. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా తాజా టాక్ ప్రకారం నిధి అగర్వాల్ ఇవాళ ఉదయమే విజయవాడలో ల్యాండైంది. నిధి అగర్వాల్ ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్‌లో జాయిన్ అయినట్టు సమాచారం. తాజా షెడ్యూల్‌లో హీరోహీరోయిన్ల మధ్య వచ్చే సన్నివేశాలను చిత్రీకరించనున్నారట. కొన్ని రోజులుగా హాలీవుడ్ లెజెండరీ స్టంట్ డైరెక్టర్ నిక్ పవెల్ పర్యవేక్షణలో యుద్ద వీరుడు హరిహరవీరమల్లు అండ్ టీంపై వచ్చే భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించినట్టు తెలుస్తోంది.
హరి హర వీరమల్లులో బీటౌన్ యాక్టర్ బాబీడియోల్ కీలక పాత్రలో నటిస్తోండగా.. బాలీవుడ్ దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, నాజర్, సునీల్ రఘుబాబు, సుబ్బరాజు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీకి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.మేఘ సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దయాకర్‌రావు నిర్మిస్తున్నారు.

## కీర్తిసురేశ్ బేబిజాన్ షూట్‌లో సల్మాన్ ఖాన్ జాయిన్ అయ్యే టైం ఫిక్స్!



బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాడని తెలిసిందే. ఓ వైపు లీడ్ యాక్టర్‌గా చేస్తూనే.. మరోవైపు కామియో రోల్‌లో కూడా కనిపించబోతున్నాడు. ఈ స్టార్ యాక్టర్ గెస్ట్ రోల్‌లో నటిస్తున్న చిత్రం బేబీ జాన్ నేషనల్ అవార్డు విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేశ్ బాలీవుడ్ డెబ్యూ ప్రాజెక్ట్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. సల్మాన్ ఖాన్ ఈ మూవీ షూట్‌లో ఎప్పుడు జాయిన్ అవుతాడనే దానిపై ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. తాజా టాక్ ప్రకారం అక్టోబర్ మొదటి వారంలో బేబిజాన్ చిత్రీకరణలో జాయిన్ కాబోతున్నాడు. ఈ షెడ్యూల్‌లో వరుణ్ ధవన్, సల్మాన్ ఖాన్‌పై వచ్చే యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ చేయబోతున్నారట. %ఖుశ్రీవవం% డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను డిసెంబర్ 25న ప్రపంచవాప్తంగా క్రిస్మస్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. బేబిజాన్ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీకి థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

## ఓటీటీలోకి విజయ్ 'ది గోట్'



తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ నటించిన తాజా చిత్రం 'గోట్' (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్) . వెంకట్‌ప్రభు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం గత నెల 5న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా విడుదలై ప్రేక్షకులను మెప్పించింది. తాజాగా ఈ చిత్రం ఓటీటీ రిలీజ్‌కు సిద్ధమైంది అక్టోబర్ 3 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానుంది. ఈ విషయాన్ని నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టర్ విడుదల చేసింది. తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో అందుబాటులో ఉంటనున్నట్లు వెల్లడించింది. ఈ చిత్రంలో దళపతి విజయ్ తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేశారు. ప్రశాంత్, వైభవ్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటించారు. విజయ్ సరసన మీనాక్షి చౌదరి నటించగా.. త్రిష అతిథి పాత్రలో కనిపించారు. విజయ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తుండటంతో ఇదే విజయ్ లాస్ట్ మూవీ అని ప్రచారం జరగుతోంది. గాంధీ (విజయ్) నిజాయితీ పరుడు. ఇండియా తరఫున స్పెషల్ యాంటీ టెర్రరిస్ట్ స్కాడ్‌లో అతనో రహస్య ఉద్యోగి. ఓ మిషన్‌పై కెన్యాలో తన మిత్రుడితో కలిసి చేసిన ఓ ఆపరేషన్‌లో పేరు మోసిన మాఫియా డాన్ మీనన్(మైక్ మోహన్)ని అనుకోకుండా చంపేస్తాడు. ఆ తర్వాత మరో మిషన్ మీద తన భార్య అను(స్నేహ), తన కుమారుడు జీవన్‌తో కలిసి మరో దేశానికి వెళ్తాడు. అక్కడ ఊహించని పరిణామాలు గాంధీకి ఎదురువుతాయ్. కొన్ని పరిస్థితుల కారణంగా గాంధీకి కొడుకు జీవన్ దూరమవుతాడు. దూరమైన జీవన్ ఏమయ్యాడు? ఎలా పెరిగాడు? తండ్రీకొడుకుల మధ్య ఎలాంటి పరిస్థితులు తలెత్తుతాయి? ఈ ప్రశ్నలకు సమాధానం మిగతా కథ.



## సూపర్ స్టైలిష్‌గా వరుణ్ తేజ్..

టాలీవుడ్ హీరో వరుణ్ తేజ్ నటిస్తోన్న తాజా చిత్రం మట్కా పలాస 1978 ఫేం కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించి ముందుగా ప్రకటించిన ప్రకారం రిలీజ్ అప్‌డేట్ అందించారు మేకర్స్. ఈ చిత్రాన్ని నవంబర్ 14న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. వరుణ్ తేజ్ సూట్‌లో సూపర్ స్టైలిష్‌గా సిగరెట్ తాగుతూ.. మెట్లు దిగుతూ వస్తోన్న పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే విడుదల చేసిన మట్కా టైటిల్ టీజర్ సినిమాపై క్యూరియాసిటీతోపాటు అంచనాలు పెంచేస్తుంది. రామోజీఫిలిం సిటీలో మట్కా ఫైనల్ షెడ్యూల్ కొనసాగుతున్నట్టు ఇటీవలే ఓ వార్తను షేర్ చేశారు మేకర్స్. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ కథానుగుణంగా నాలుగు డిఫరెంట్ గెటప్స్‌లో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. మట్కాను వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. మట్కా కోసం మేకర్స్ ఇప్పటికే 1980 బ్యాక్‌డ్రాప్ వైజాగ్ లొకేషన్స్ రీక్రియేట్ చేయగా.. దీనికి సంబంధించిన స్పెషల్ గ్లింప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.



## తారక్‌తో రుక్మిణి వసంత్

### ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ సినిమా కథ ఇదే

గ్లోబల్ స్టార్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీకి సీక్వెల్ కూడా రాబోతుంది. కాగా మరోవైపు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ 31 కూడా లాంఛ్ చేసి అభిమానులకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పాడు. ఆగస్టులో హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోలో ఈ మూవీ లాంచింగ్ ఈవెంట్ కూడా గ్రాండ్‌గా జరిగింది. ఎన్టీఆర్ 31గా రాబోతున్న ఈ చిత్రాన్ని 2026 జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఇప్పుడు రెండు వార్తలు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. ఈ చిత్రంలో సప్తసరాగాలు దాటి ఫేం రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందట. దీనిపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని ఇన్‌సైడ్ టాక్.
అంతేకాదు ఈ చిత్రం బంగ్లాదేశ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథతో ఉండబోతున్నట్టు ఇంకో వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. బంగ్లాదేశ్‌కు వలస వెళ్లిన తెలుగు వాళ్లకు అండగా నిలిచే పాత్రలో తారక్ కనిపిస్తాడట. మొత్తానికి ప్రశాంత్ నీల్ పాన్ ఇండియా ప్రేక్షకులకు రీచ్ అయ్యేలా సినిమాను సిద్దం చేస్తున్నుడని తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది. ఈ క్రేజీ వార్త అఫీషియల్ కానప్పటికీ మూవీ లవర్స్, ఫ్యాన్ మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు.

printed by SHIVA PRASAD , published by SHIVA PRASAD and owned by SHIVA PRASAD , printed at Shiva sai graphics offset printers, door no: 8-80, jangon road, anjanapuri colony, suryapet-508221 TS. published at door no: 5-12, jangon road, anjanapuri colony, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TS-27-0016491